


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక  PEN POWER TELUGU DAILY  ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :143 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 28 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :143 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 28 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*

## రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు

- పాదయాత్ర... రాజకీయాల్లో ఎంబీఏ వంటిది: నారా లోకేశ్
- విశాఖలో కోర్టుకు హాజరైన మంత్రి నారా లోకేశ్
- మీడియా సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు
- రాజకీయాల్లోకి వస్తానని తెలుసు కాబట్టే స్టాన్ ఫోర్డ్ ఎంబీఏ ఎంచుకున్నానని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**విశాఖలో కోర్టుకు హాజరైన అనంతరం మంత్రి నారా లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు. దావోస్ లో తాము ఎంతో శ్రమించామని, కానీ వైసీపీ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్కే రోజాకు దావోస్‌కు, జ్యూరిచ్‌కు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. జ్యూరిచ్ లో తెలుగువారితో సమావేశమయినప్పుడు వివరాలు 2లో..

# మాట తప్పడం ఇష్టంలేక ప్రజలకు వాస్తవం చెబుతున్నా

- ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని వెల్లడి
- ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు చేస్తామని వివరణ
- కేంద్రం ఇచ్చిన నిధులను మాత్రం మళ్లించలేనని స్పష్టీకరణ




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో ఏపీ ఆర్థిక పరిస్థితి బీహార్ కంటే దారుణంగా తయారైందని విమర్శించారు. విశాఖ ఉక్కు, అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వెల్లడించారు. డబ్బులు ఉంటే పథకాల అమలుకు క్షణం కూడా ఆలోచించనని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగని, కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించలేనని స్పష్టం చేశారు.

మాట తప్పడం ఇష్టం లేక ప్రజలకు వాస్తవం చెబుతున్నానని, ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదని, ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు చేస్తామని చెప్పారు. అప్పు చేసి అయినా సరే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం... తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఐదేళ్ల విలువైన సమయాన్ని ఏపీ కోల్పోయిందని, 2019 నాటి వృద్ధి రేటు కొనసాగి ఉంటే రాష్ట్ర సంపద పెరిగేదని అన్నారు. గత ప్రభుత్వ పాలన ఫలితంగా రూ.9.5 లక్షల కోట్ల అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని వివరించారు. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎప్పుడూ వెనకడుగు వేయబోమని ఉద్ఘాటించారు.

## గద్దర్ ఒక మాజీ నక్సలైట్.. ఆయనకు పద్మ అవార్డ్ ఎలా ఇస్తారు..?



**పెన్ పవర్ డెస్క్:** ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వకపోవడంపై తెలంగాణ ప్రభుత్వం చేస్తోన్న విమర్శలకు కేంద్రమంత్రి, బీజేపీ కీలక నేత బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఎంతో మంది బీజేపీ కార్యకర్తలను, ఎన్ కౌంటర్లలో పోలీసులను పొట్టన బెట్టుకున్న వ్యక్తి గద్దర్ అని.. అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మావోయిస్టుగా పని చేసి ఎంతో మంది ప్రాణాలు తీసిన వారిలో గద్దర్ ఒకరని.. ఆయనకు పద్మ అవార్డు ఇచ్చేదే లేదని కుండబద్దలు కొట్టారు.సోమవారం (జనవరి 27) కరీంనగర్లో బండి సంజయ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివరాలు 2లో..

## గద్దర్‌ను హత్య చేశారు.. అన్ని ఆధారాలున్నాయ్



**పెన్ పవర్ డెస్క్:** ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణంపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా శాంతి పార్టీలో చేరిన గద్దర్‌ను కొందరు హత్య చేశారని.. గద్దర్ హత్యకు గురయ్యారనడానికి మా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. గద్దర్ మరణంపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేఏ పాల్ సోమవారం (జనవరి 27) నిర్మల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డిలపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి గద్దెనెక్కి 13 నెలలైనా ఎలాంటి అభివృద్ధి చేయలేదని.. వివరాలు 2లో..

# జగన్ కు సుప్రీంకోర్టులో ఊరట

- రఘురామ పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం
- బెయిల్ రద్దు పిటిషన్ పై ప్రత్యేకంగా విచారణ అక్కర్లేదన్న కోర్టు
- తన పిటిషన్ ను వాపస్ తీసుకున్న రఘురామ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై టీడీపీ లీడర్ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లను అత్యున్నత న్యాయ స్థానం తోసిపుచ్చింది. జగన్ బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్ పై ప్రత్యేకంగా విచారణ అక్కర్లేదని కోర్టు అభిప్రాయపడింది. ఈమేరకు సోమవారం జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రాల ధర్మాసనం తీర్పు చెప్పింది. జగన్ అక్రమాస్తుల కేసును తెలంగాణ హైకోర్టు విచారిస్తోందని వివరాలు 2లో..




## అమరావతిలో ఏసీఏ బిగ్ ప్లాన్.. రూ.800 కోట్ల రూపాయలతో దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం

**పెన్ పవర్ డెస్క్:** దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. 1.25 లక్షల మంది ప్రేక్షకులు కూర్చునే సీటింగ్ కెపాసిటీతో ఈ స్టేడియం తయారు కానున్నట్టు సమాచారం. అత్యంత గ్రాండ్ గా ఈ స్టేడియం నిర్మించాలని చూస్తుంది. ఈ స్టేడియానికి రూ.800 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంను దాటి నెంబర్ వన్ క్రికెట్ స్టేడియం అవ్వడం గ్యారంటీ. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమరావతిలో 60 ఎకరాల భూమిని కోరినట్లు ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రకటించారు. మీడియాతో ఇటీవల జరిగిన వివరాలు 2లో..



## మోడీ, అమిత్ షా కచ్చితంగా నరకానికే పోతారు



**పెన్ పవర్ డెస్క్:**పుష్కరాల్లో భాగంగా గంగ త్రివేణి సంగమంలో స్నానాలు చేస్తే దేశంలోని పేదరికం అంతం అవుతుందా అంటూ బీజేపీ నేతలను సూటిగా ప్రశ్నించారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ కుంభమేళాలో పవిత్ర స్నానమాచరించడానికి కౌంటర్ గా ఖర్గే విమర్శలు గుప్పించారు. సోమవారం (జనవరి 27) మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో పాల్గొని ఖర్గే మాట్లాడారు. దేశంలో పిల్లల ఆకలి చావులు, నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు తీవ్రంగా వేధిస్తోంటే.. అధికారంలోని బీజేపీ నేతలు వాటిపై దృష్టి సారించకుండా.. కుంభమేళాలో స్నానాలు చేయడానికి పోటీలు పడుతున్నారని దుయ్యబట్టారు. గంగ వివరాలు 2లో..

## ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

- అందరికీ ఇళ్లు పథకంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు
- ఉత్తర్వులు జారీ చేసిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- రెవెన్యూ మంత్రి చైర్మన్ గా ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ
- కమిటీలో సభ్యులుగా పురపాలక, గృహ నిర్మాణ శాఖ మంత్రులు, అధికారులు

**పెన్ పవర్ డెస్క్:** 'అందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వనున్నారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు. పదేళ్ల కాల పరిమితితో ఫ్రీ హెూల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్టు వివరించారు. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా వివరాలు 2లో..






## ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ప్రజల అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**పెన్ పవర్ డెస్క్:**దావోస్ లో వాణిజ్య పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం చంద్రబాబు మళ్లీ పరిపాలనలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయం ఎలా ఉందన్న దానిపై తాజాగా సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాల మేరకు ఆయా శాఖల పనితీరుపై ఈ సమీక్షలో చర్చించారు. 10 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఐవీఆర్ఎస్, వివిధ రూపాల్లో అభిప్రాయాలు సేకరించారు. సామాజిక పెన్షన్లు, దీపం పథకం, అన్న క్యాంటీన్, ఉచిత ఇసుక సరఫరా, ధాన్యం సేకరణ, ఆసుపత్రులు, దేవాలయాల్లో సేవలపై వివిధ రూపాల్లో సేకరించిన వివరాలు 2లో..

- ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుంచి అభిప్రాయసేకరణ
- 10 అంశాల ప్రాతిపదికన ఐవీఆర్ఎస్, వివిధ రూపాల్లు సర్వే
- అవినీతిపైనా సర్వేలో ఫిర్యాదులు

## ఆర్టీసీ సమ్మె నోటీస్

### ఆ రోజు నుంచి బంద్ అంటూ అల్టిమేటం

- ఇచ్చిన హామీలు అమలు చేయాలన్న జేఏసీ
- ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీలు అమలు చేయాలని నోటీసులు ఇవ్వాలని నిర్ణయం
- బస్ భవన్ కార్యాలయానికి చేరుకున్న కార్మిక సంఘ నాయకులు




**పెన్ పవర్ డెస్క్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ)లో మరోసారి సమ్మె సైరన్ మోగింది. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశారు ఆర్టీసీ ఎంప్లాయిస్. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్లో ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, పెండింగ్ సమస్యలు వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఉచితాలపై మళ్లీ చర్చ...

ప్రభుత్వాలు, సంస్థలు ప్రజలకు ప్రాథమిక అవసరాలు, సహాయం లేదా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఉచిత పథకాలను ప్రవేశపెడతాయి. ఈ పథకాలు సాధారణంగా ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, పౌర సేవలు, ఇతర అవసరాలను తీర్చేందుకు రూపొందించబడతాయి. ఉచిత పథకాలు సాధారణంగా సాయపడేవిగా అనిపించినప్పటికీ, వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలను బట్టి వాటి ప్రయోజనాలు మేలు చేసే విధానం కూడా మారుతుంది. ఉచిత పథకాలు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వా?వలు రూపొందిస్తున్నాయి. అమలు చేస్తున్నాయి. ఉచిత ఆరోగ్య సేవలు, ఉచిత విద్య, నిత్యావసరాల రేట్లలో తగ్గింపులు, గడచిన బడ్జెట్ ప్రకటనల్లో అన్నిటికి బాగా ఉపయోగపడే పథకాలు. వీటి ద్వారా చాలా మంది పేదరికంలో ఉన్న వారు లేదా ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారు తమ జీవన విధానాలను మెరుగుపరచుకునే అవకాశాన్ని పొందుతారు. కొన్ని ఉచిత పథకాలు ప్రజలకు ప్రాథమిక సేవలను అందించేందుకు విస్తృతంగా ఉపయోగపడతాయి. ఉదాహరణకు, ఉచిత విద్య, ఆరోగ్య బీమాలు, ఉచిత సాంకేతిక శిక్షణ తదితర పథకాలు, ఆర్థికంగా అశక్తులైన వారి కోసం అవి పెద్ద ఉపకారం అవుతాయి. ఇవి అనేక పేద కుటుంబాలకు, అనాథలకు, నిరుపేదలకు, వృద్ధులకు మరియు దివ్యాంగులకు అవకాశం కల్పిస్తాయి. ఉచిత పథకాలు సమాజంలోని అన్ని వర్గాల మధ్య సమానత్వాన్ని పెంపొందిస్తాయి. ప్రాథమిక సేవలు అందించడం ద్వారా, ప్రతి ఒక్కరూ స్థాయి పరిస్థితులలో ఉంటారు. ఉదాహరణగా, ఉచిత విద్య ద్వారా అన్ని వయసుల పిల్లలు సమాన అవకాశాలను పొందవచ్చు. ఉచిత పథకాలు తీసుకుంటున్నప్పుడు కొంత మంది వారు నిజంగా అర్హులు కాని వారు కూడా పొందవచ్చు. ఈ విధంగా, రుణాలపై మరియు బడ్జెట్ పై అప్రతిష్టమైన ఒత్తిడి ఉంటుంది. కొన్ని సందర్భాలలో, కొన్ని పథకాలు ప్రజలపై అధిక భారం నింపవచ్చు, లేదా కొంతమంది దుర్వినియోగం చేసుకోవచ్చు. ఉచిత సేవలు, సదా పబ్లిక్ సేవలు, అవి నాణ్యత కలిగి ఉండకపోవచ్చు. వీటిలో కేవలం మూల్యము లేకపోవడం వల్ల, సేవల నాణ్యత తగ్గిపోవచ్చు. ఎప్పుడు డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు, అందుబాటులోకి వచ్చే సేవలు కూడా బాగా నిర్వహించకపోవచ్చుప్రభుత్వం ప్రజలకు ఉచిత పథకాలను అందిస్తే, ఆ ఆర్థిక భారాన్ని ప్రభుత్వాలపై పడుతుంది. ఈ పథకాలు దీర్ఘకాలంలో ప్రభుత్వ ఖజానాను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు, మరియు పన్నులు పెంచే అవసరం రావచ్చు. అంటే, ఒకవేళ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత పథకాలు అనేక ఖర్చులను పెంచినప్పుడు, ఇది మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయవచ్చు. ఉచిత పథకాలు కొన్ని సందర్భాల్లో ప్రజలలో స్వీయ ప్రయోజనాన్ని తగ్గించవచ్చు. ఎవరైనా ఉచితంగా సేవలను పొందినప్పుడు, వారు ఆ సేవలకు బదులు మరొకటి ప్రయత్నించే ప్రయత్నం చేయకపోవచ్చు, ఇది వ్యక్తిగత ప్రగతి మరియు స్వయం సహాయాన్ని నెరవేర్చడం కోసం తగిన ప్రేరణ లేకుండా చేస్తుంది. ఉచిత పథకాలు ప్రజలకు ఉపయోగపడే మార్గాల్లో ఎంతో శక్తివంతంగా ఉండవచ్చు, కానీ అవి సరైన రీతిలో, సక్రమంగా, క్రమంగా అమలు చేయబడాలి. ఎప్పటికప్పుడు ఉచిత సేవలను అందించడం కాదు, అవి కచ్చితమైన అర్హతలకు మాత్రమే అందాలని, మరియు అవి నాణ్యతతో కూడిన సేవలు కావాలని నిర్ధారించుకోవాలి. ఉచిత పథకాలు, చాలా సందర్భాల్లో, ప్రజల జీవితాలను మెరుగుపరచడం కోసం ఎంతో కీలకమైనవి. అయితే, వీటి అమలులో కొన్ని సవాళ్లు, నాణ్యత సమస్యలు, ఆర్థిక భారాలు ఉండవచ్చు. అవి పేదరికం నుంచి?విముక్తి పొందడంలో సహాయపడగలవు, కానీ వాడుకదారులు అర్హత ఉండే వారికి మాత్రమే ఈ సేవలు అందిపుచ్చుకోవడం సమంజసం. మరో వైపు ఎంతకాలం ఉచిత పథకాలు ఇస్తూ పోతారు...ఉపాధి కల్పించలేరా?" అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కరోనా దగ్గర నుంచి వలస కార్మికులకు ఉచిత రేషన్ ఇస్తుండడాన్ని గుర్తు చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాల్సి ఉందని తెలిపింది. జాతీయ ఆహార భద్రత చట్టం-2013 కింద 81 కోట్ల మందికి ఉచితంగాగానీ, రాయతీపైనగానీ రేషన్ పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పగా ఆశ్చర్యం వ్యక్తం చేసింది. "పన్ను చెల్లింపుదార్లనే విడిచిపెట్టారన్న మాట!" అని వ్యాఖ్యానించింది. కరోనా సమయంలో వలస కార్మికుల సమస్యలపై సుమోటోగా చేపట్టిన వ్యాజ్యంపై సోమవారం ధర్మాసనం విచారణ జరిపింది. ఓ స్వచ్ఛంద సంస్థ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపిస్తూ కరోనా సమయంలో 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికులకు కూడా ఉచితంగా రేషన్ ఇచ్చారని, దాన్ని కొనసాగించాలని కోరారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ ఎంతకాలం ఉచితాలు కొనసాగిస్తారు...ఉపాధి ఎందుకు కల్పించరని కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతున్నది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధికి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూ ఉంది. ప్రజలు గతంలో సమష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసే వారు. అది కాలక్రమేణా వ్యక్తిగత ప్రయోజనాల వైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తి పరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు.

శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికీ పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడుదిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాముల్ని చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు, అర్హతలతో నిమిత్తం లేకుండా అమలు చేసే పథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమష్టి ప్రయోజనాలు కోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైన విగానే భావించాలి.

# రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు

- మొదటి పేజీ తరువాయి

ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెడ్ బుక్ గురించి మాట్లాడాను... రెడ్ బుక్ గురించి దావోస్ లో మాట్లాడలేదు.... ఆ విషయం వైసీపీ నేతలు గ్రహించాలి... అయినా రెడ్ బుక్ గురించి ఎందుకు వారికంత భయం? అని లోకేశ్ ప్రశ్నించారు. "ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్‌ను వారి పెవిలియన్‌కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు గుడ్ న్యూస్ వస్తుంది" అని వివరించారు. ఈసారి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదనుకుంటున్నానన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే చూడండి. చంద్రబాబు గారు ఏ బాధ్యతలు ఇచ్చినా అహర్నిశలు కష్టపడి పనిచేస్తా. పార్టీని బలోపేతం చేస్తా. పార్టీకి చెడ్డపేరు మాత్రం తీసుకురాను. పాదయాత్ర చేశాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా. ఒక వ్యక్తి మూడుసార్లు కంటే ఒక పదవిలో ఉండకూడదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. నేను కూడా ఈసారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదని భావిస్తున్నా. గ్రామపార్టీ నుంచి పొలిట్ బ్యూరో వరకు పార్టీలో చైతన్యం రావాల్సి ఉంది. దీనిపై పార్టీ పెద్దలు నిర్ణయిస్తారు... అని లోకేశ్ స్పష్టం చేశారు.

# మోడీ, అమిత్ షా కచ్చితంగా నరకానికే పోతారు

- మొదటి పేజీ తరువాయి

నదిలో మునిగితే దేశంలోని పేదరికం అంతం అవుతుందా..? నిరుద్యోగం తగ్గుతుందా..? పిల్లల ఆకలి చావులు ఆగుతాయా..? అంటూ బీజేపీ నేతలపై ప్రశ్నల వర్షం కురిపించారు ఖర్గే. కేవలం ఫొటోలు, మీడియాలో కనిపించడం కోసమే బీజేపీ నేతలు పోటీ పడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ, అమిత్ షా చాలా తప్పులు చేశారు.. వారు ఎక్కడికెళ్లిన మోక్షం లేదు.. వాళ్లిద్దరూ కచ్చితంగా నరకానికే వెళ్తారని ఖర్గే వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. "నేను ఎవరి విశ్వాసాన్ని దెబ్బ తీయకూడదనుకుంటున్నాను. నా మాటలు ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించండి. కానీ గంగాలో స్నానమాచరించడం వల్ల పేదరికం తొలగిపోతుందా..? పేదలకు అన్నం దొరుకుతుందా..? దేశంలో ఎంతో మంది పేదల పిల్లలు బడికి వెళ్లలేక ఆకలితో చనిపోతున్నారు. కార్మికులకు జీతాలు అందడం లేదు. కానీ టీవీల్లో మంచిగా కనిపించడం కోసం బీజేపీ నేతలు గంగా నదిలో మునిగేందుకు పోటీ పడుతున్నారు" అని విమర్శలు వర్షం కురిపించారు. మతం పేరుతో బీజేపీ చేస్తోన్న దోపిడికి కాంగ్రెస్ వ్యతిరేకమని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తో దేశానికి ప్రమాదమని హాట్ కామెంట్స్ చేశారు.

మల్లికార్జున వ్యాఖ్యలపై బీజేపీ వెంటనే రియాక్ట్ అయ్యింది. ఖర్గే వ్యాఖ్యలకు ధీటుగా బదులిచ్చారు బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర.

ఖర్గే హిందువులను లక్ష్యంగా చేసుకున్నారని.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్క్రిప్ట్‌ను ఆయన చదివారని కౌంటర్ ఇచ్చారు. ఖర్గే వ్యాఖ్యలు సనాతన ధర్మంపై దాడి అని విమర్శించారు. హిందు మతాన్ని కించపర్చడం కాంగ్రెస్ నేతలకు అలవాటుగా మారిందని ధ్వజమెత్తిన సంబిత్ పాత్ర.. మరేదైనా మతం గురించి ఖర్గే ఇలాంటి మాటలు మాట్లాడగలరా..? అని ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలు ఖండించదగినవని.. ఆయన కామెంట్స్ పై కాంగ్రెస్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జగన్ కు సుప్రీంకోర్టులో ఊరట

- మొదటి పేజీ తరువాయి

సుప్రీం గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో బెయిల్ రద్దు కోసం ప్రత్యేకంగా విచారణ అక్కర్లేదని తెలిపింది. ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో గతంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకూ వర్తిస్తుందని పేర్కొంది. ట్రయల్ కోర్టు రోజువారీ విచారణ జరపాలని, హైకోర్టు కూడా పర్యవేక్షించాలని సూచించింది. అదే సమయంలో ఈ కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీంతో తమ పిటిషన్ ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని రఘురామ తరఫు లాయర్ కోరగా.. ధర్మాసనం అందుకు అంగీకరించింది.

# అమరావతిలో ఏసీఏ బిగ్ ప్లాన్.. రూ.800 కోట్ల రూపాయలతో దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం

- మొదటి పేజీ తరువాయి

ఇంటరాక్షన్‌లో, అమరావతిలో 200 ఎకరాల్లో ప్లాన్ చేసిన పెద్ద స్పోర్ట్స్ సిటీలో ఈ ప్రాజెక్ట్ భాగమని చిన్ని తెలిపారు. ఇందుకు గాను బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నుండి ఆర్థిక సహాయం కోరబడుతుంది.

"ఈ స్టేడియం దేశంలో క్రికెట్ మౌలిక సదుపాయాలను పునర్నిర్వచించడమే కాకుండా అమరావతిని ప్రపంచ క్రీడా పటంలో ఉంచుతుంది" అని కేశినేని శివనాథ్ చెప్పుకొచ్చారు. స్టేడియంతో పాటు 2029 జాతీయ క్రీడలను అమరావతిలో నిర్వహించేందుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రణాళికలు యోచిస్తోంది. ఉత్తర కోస్తా ఏపీ, విజయవాడ, రాయలసీమలో మూడు ప్రత్యేక క్రికెట్ అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు శివనాథ్ వెల్లడించారు. భారత మాజీ క్రికెటర్లు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ ఈ అకాడమీలలో శిక్షణను పర్యవేక్షిస్తారు.

# గద్దర్‌ను హత్య చేశారు.. అన్ని ఆధారాలున్నాయ్

- మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోడీ హయాంలో భారతదేశం అభివృద్ధి పాతాళంలోకి వెళ్లిపోయిందని విమర్శలు చేశారు.

నిర్మల్ ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ఇక్కడ కనీసం మండల స్థాయి అభివృద్ధి జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలను ప్రజలేవరు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో సర్పంచ్ లు అప్పుల పాలయ్యారని విమర్శించారు. అందుకే పాలన్న రావాలి.. పాలన మారాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా శాంతి పార్టీ అభ్యర్థులు గెలిచిన గ్రామాల్లో వంద రోజుల్లోనే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు కేఏ పాల్. అలాగే.. మా పార్టీ గెలిచిన గ్రామాల్లో నిరుద్యోగులందరికి ఉద్యోగం కల్పించి చూపిస్తామన్నారు.

గద్దర్‌కు పద్మ పురస్కారం ఇవ్వకపోవడంపై వివాదం నడుస్తోన్న విషయం తెలిసిందే. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్‌కు పద్మ అవార్డు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను మోడీ సర్కార్ తోసిపుచ్చింది. గద్దర్‌కు పద్మ అవార్డు ఇచ్చేందుకు నిరాకరించింది కేంద్ర ప్రభుత్వం. గద్దర్‌కు ప్రతిష్టాత్మక పద్మ పురస్కారం దక్కకపోవడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. పద్మ పురస్కారాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందని అన్నారు. గద్దర్ కు పద్మ అవార్డు ఇవ్వకుండా యావత్ తెలంగాణ ఉద్యమకారులను కేంద్ర ప్రభుత్వం అవమానించిందన్నారు. ఈ తరుణంలో గద్దర్ మరణంపై కేఏ పాల్ చేసిన 'మర్డర్' వ్యాఖ్యలు స్టేట్ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారాయి. గద్దర్ హత్యకు గురి అయ్యారనడానికి కేఏ పాల్ వద్ద ఉన్న సాక్ష్యాలేంటి అనే దానిపై చర్చలు మొదలయ్యాయి.

# ఆర్టీసీ సమ్మె నోటీస్

## ఆ రోజు నుంచి బంద్ అంటూ అల్టిమేటం

- మొదటి పేజీ తరువాయి

పరిష్కరించాలంటూ సోమవారం (జనవరి 27) ఆర్టీసీ జేఏసీ నేతలు టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు సమ్మె నోటీసు ఇచ్చారు. మొత్తం 21 డిమాండ్లను ప్రభుత్వం ముందు పెట్టారు ఆర్టీసీ ఉద్యోగులు. తమ సమస్యలు పరిష్కరించకపోతే 2025, ఫిబ్రవరి 9న సమ్మె బాట పడతామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. సమ్మె నోటీసు అందజేత సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక జేఏసీ నేతలు పెద్ద ఎత్తున బస్ భవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నేతలు మాట్లాడుతూ.. నెలల పాటు పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మొత్తం 21 డిమాండ్లతో ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలైన ఉద్యోగుల సమస్యల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో డిపోలను ప్రభుత్వం ప్రైవేటు సంస్థల చేతుల్లో పెడుతుందని.. ప్రైవేటు కంపెనీల ద్వారా ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావడం వల్ల తమ ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆందోళనను వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వంలో విలీనం, 2021 పీఆర్సీ, 2017 వేతన పెండింగ్ బకాయిల సమస్యలు పరిష్కరించలేదని.. ప్రభుత్వం వాటిపై దృష్టి సారించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు మరోసారి రోడ్డెక్కేందుకు సిద్ధమవడంతో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరీ.

# గద్దర్ ఒక మాజీ నక్సలైట్.. ఆయనకు పద్మ అవార్డ్ ఎలా ఇస్తారు..?

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ నక్సలైట్ కాదన్నారు. మావోయిస్టు భావజాలం వేరు.. నక్సలైట్ గా పని చేయడం వేరని పేర్కొన్నారు. నక్సలిజంతో ఎంపీ ఈటల రాజేందర్ కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అలాగే.. నంది అవార్డుల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న గద్దర్ అవార్డులు మా వాళ్ళు తీసుకోరని బండి సంజయ్ స్పష్టం చేశారు. గద్దర్ కాంగ్రెస్, టీడీపీకి చెందిన నేతలను హతమార్చారని.. ఆ విషయం సీఎం రేవంత్ రెడ్డికి తెల్వదని అన్నారు. గద్దర్ కు వ్యతిరేకంగా మాట్లాడానని.. నా దిష్టి బొమ్మ తగలబెడితే నా ఆయుష్షే పెరుగుతుందని సెటైర్ వేశారు కేంద్రమంత్రి బండి సంజయ్.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పశ్చిమ బెంగాల్ మహిళ అరెస్ట్

- నిందితుడు వినియోగించిన సిమ్ కార్డు ఈ మహిళ పేరుతో ఉన్నట్లు గుర్తింపు
- బెంగాల్‌లోని నదియా జిల్లా చప్రాకు చెందిన మహిళగా గుర్తించిన పోలీసులు
- భారత్‌లోకి చొరబడినప్పటి నుంచి మహిళతో నిందితుడు టచ్‌లో ఉన్నాడని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై అతని ఇంట్లో కత్తితో దాడి జరిగిన కేసులో ముంబై పోలీసులు ఓ మహిళను అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన నిందితుడు వినియోగించిన సిమ్ కార్డు ఈ మహిళ పేరుతో ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. నదియా జిల్లా చప్రాకు చెందిన మహిళగా గుర్తించామని పశ్చిమ బెంగాల్ పోలీసులు తెలిపారు. ఈ కేసులోని నిందితుడితో ఈమెకు పరిచయం ఉన్నట్లుగా గుర్తించినట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాడని, అప్పటి నుంచి మహిళతో టచ్‌లో ఉంటున్నాడని చెప్పారు. దర్యాప్తులో భాగంగా ముంబై నుంచి వచ్చిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారని వెల్లడించారు.

# ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చేలా విధివిధానాలకు రూపకల్పన చేశారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయిస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులకు రాష్ట్రంలో ఇంకెక్కడా ఇంటిస్థలం, సొంత ఇల్లు ఉండకూడదని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లో లబ్ధిదారులుగా ఉండరాదని తెలిపారు. రెవెన్యూ మంత్రి చైర్మన్‌గా ఏర్పాటైన కమిటీ ఈ అందరికీ ఇళు పథకాన్ని పర్యవేక్షిస్తుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పురపాలక, హౌసింగ్ శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ కమిటీలో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు. వివిధ శాఖల మధ్య సమన్వయానికి అధికారుల కమిటీని కూడా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ప్రజల అభిప్రాయాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

సమాచారాన్ని నేటి సమావేశంలో సమీక్షించారు. పెన్షన్ల పంపిణీపై 90.2 శాతం మంది లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్టు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా గుర్తించారు. ధాన్యం సేకరణలో 89.92 శాతం మంది రైతులు సంతృప్తి చెందినట్టు వెల్లడైంది. దేవాలయాల్లో దర్శనాలపై 70 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేయగా... ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది సేవలపై 35 శాతం ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు గుర్తించారు. ఇక... వివిధ పథకాల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతిపై సర్వేల్లో ఫిర్యాదులు వచ్చాయి.

# చికిత్స పొందుతున్న విలేఖరికి ఆర్థిక సహాయం అందించిన ఆదివాసి ట్రస్ట్

**గూడెం కొత్తవీధి/ చింతపల్లి, పెన్ పవర్,జనవరి 27:–** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెన్ పవర్ విలేఖరి మాదిరి చంటిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం అక్షయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్ ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి వాకాబు చేశారు. ఆదివాసి ట్రస్ట్ సభ్యులైన వండలం కృష్ణ, చెదల జాన్ ప్రసాద్ లను ఆసుపత్రికి పంపించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. వారి ఖర్చుల నిమిత్తం ఆదివాసి ట్రస్టు తరఫున కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా విలేకరి మాదిరి చంటిబాబు



ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కేబీ పడాల్ కు కృతజ్ఞతలు తెలిపారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పీజీఆర్ఎస్ అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి..





- పీజీఆర్ఎస్ కు 105 వినతులు
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 27 :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఆ సమస్య పరిష్కార దిశగా కృషిచేయాలని అన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తెలిపారు. మొక్కుబడిగా అర్జీలు పరిష్కరించి, మరలా రీఓపెన్ అయ్యే పరిస్థితి ఉండరాదని, ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలకు అనుగుణంగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. అధికారులు చూపిన పరిష్కారంతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి 105 వినతులను కలెక్టర్ స్వీకరించి, సమస్యలను సావధానంగా విని, తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. 25 కుటుంబాలు నివాసమున్న కురుపాం మండలం గాండిలోవ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేనందున, చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, కావున రావికోన – గాండిలోవ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరుచేయాలని ఎన్.నాగేశ్వర రావుతో పాటు గ్రామ ప్రజలు అర్జీని అందజేశారు. గరుగుబిల్లి మండలం కొంకడివరం నుంచి శివరాంపురం వరకు గల తారు రోడ్డు వేసి 20 ఏళ్ళు పైబడటంతో పూర్తిగా పాడై, రవాణాకు ఇబ్బంది పడుతున్నామని, కావున ఆ రహదారిని పునరుద్ధించవలసిందిగా అల్లు అప్పల నాయుడు,గ్రామస్తులు కోరారు.

సాలూరు మండలం తుండ గ్రామంలోని తన భూమికి బోరు ఉందని, దానికి విద్యుత్ సరఫరా ఇప్పించాలని బి.గిరీష్ వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు.

గరుగుబిల్లి మండలం కొంకడివరం బీసీ కాలనీలో సిసి రోడ్,డ్రైనేజీ సదుపాయం లేక కాలనీవాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున వాటిని మంజూరుచేయాలని కోరుతూ ఎ.అప్పలనాయుడు దరఖాస్తును అందజేశారు.

తన స్వంత భవనంలో అద్దెకు ఉన్న వెలుగు సంస్థ మహిళా మార్ట్ 2024 జులై నుంచి డిసెంబర్ నెల వరకు అద్దె చెల్లించలేదని, కావున తన అద్దె బకాయిలను ఇప్పించాలని కోరుతూ, గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమిటి నుంచి కేశవరావు అర్జీని అందజేశారు.

మక్కువ మండలం కాశీపట్నంలో వెలిసిన శ్రీరామమందిరానికి దేవాదాయ శాఖ నుంచి దేవాలయానికి కోడ్, అర్చక కోడ్,పబ్లికేషన్ ను మంజూరుచేయాలని కోరుతూ ఎల్.అచ్యుతరావు అర్జీని కలెక్టర్ కు అందజేశారు.

ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ,జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి,ఏపీఈపిడిసిఎల్ ఎస్ఈ కె.చలపతిరావు, డీఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు, డిఆర్డిఏ పథక సంచాలకులు వై.సత్యంనాయుడు,జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్. రమేష్, డీఈఓ డా. ఎన్.తిరుపతి నాయుడు,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి టి.కనకదుర్గ జిల్లా మత్స్య శాఖాధికారి వి.తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులతో సమావేశం



పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 27:** విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రజా ప్రతినిధులతో ఆయన చర్చించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్. విశాఖ ఎంపీ శ్రీ భరత్.దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. మాజీ మంత్రి మండారు సత్యనారాయణ.కార్పొరేటర్ పీల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు పరిష్కరించాలి.

PGRS MONDAY GRIEVANCES STATUS REPORT AS ON 27-01-25

PGRS - Registered petitions(Department wise)

| No. | DEPARTMENT | No.of. PGRS petitions |
|---|---|---|
| 1 | REVENUE | 130 |
| 2 | GVMC | 59 |
| 3 | POLICE | 15 |
| 4 | OTHERS DEPARTMENTS | 60 |
| | TOTAL PETITIONS | 264 |



**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం లో 264 విజ్ఞప్తులు**

**జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 27 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక “పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్” లో వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా నాణ్యమైన పరి ష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. “ప్ర జా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం సో మవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి ల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదా రుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరి స్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుం చి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో పా టు.జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ, హౌసింగ్ పి డి సత్తిబాబు వినతులు స్వీకరించారు.సోమ వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొ త్తం 264 వినతులు అందాయి. వాటిలో రెవె న్యూ శాఖకు చెందినవి 130 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, జీవీఎంసీ సంబంధించి 59 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సం బంధించి 60 వినతులు వచ్చాయి.వివిధ విభా గాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# నడుస్తూ... బండి మీద వెళ్తూ..







**గుమ్మిడిగెడ్డ ఆనకట్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**రాబోయే ఖరీఫ్ నాటికి సాగునీరు అందేలా చర్యలు**

**ఉపాధిహామీ కింద నిధులు మంజూరుచేస్తామని హామీ**

**కురుపాం, పెన్ పవర్, ,జనవరి 27:** కురుపాం మండలం కరలగండ గ్రామంలోని గుమ్మిడిగెడ్డ ఆనకట్టను ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరితో కలిసి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సోమవారం పరిశీలించారు. గుమ్మిడి గెడ్డ ప్రాంతానికి సరైన రహదారి సౌకర్యం లేనందున ద్విచక్ర వాహనంపై కొంత దూరం ప్రయాణించి, అక్కడ నుంచి కాలి నడకన ఆనకట్ట ప్రాంతానికి చేరుకొని స్వయంగా పరిశీలించారు. ఆనకట్ట మరియు కాలువల స్థితిగతులు , మరమ్మతుల గురించి విప్ కలెక్టరుకు వివరించారు.సుమారు 3,500 ఎకరాల ఆయకట్టుతో సాగునీటిని అందించేందుకు 1970–80 దశకంలో గుమ్మిడిగెడ్డను నిర్మించారని,అయితే నాటి నుంచి దానికి ఎటువంటి నిర్వహణ లేకపోవడంతో సాగునీటితో పాటు కురుపాంలో తాగునీటిని కూడా సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గుమ్మిడిగెడ్డను మినీ రిజర్వాయరుగా మారిస్తే కురుపాం, కొమరాడ, జియ్యమ్మవలస మండలాల పరిధిలోని 5 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటితో పాటు కురుపాం ప్రాంతానికి తాగునీరు లభించే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై రూ.49 కోట్లతో అంచనాలతో గతంలో అనేక సార్లు ప్రతిపాదనలు చేసినప్పటికీ, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితిల్లో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని గుమ్మిడిగెడ్డ ప్రాంతాన్ని పరిశీలించి, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఖరీఫ్ నాటికి ప్రస్తుత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీటిని సరఫరా చేయుటకు కాలువలపై ఉన్న షట్టర్లను బాగుచేయడం, కాలువలపై శిథిలావస్థలో ఉన్న డ్రాప్ లను మరమ్మతులు చేయటం, కాలువలకు అవసరమైన చోట సిమెంట్ కాంక్రీట్ తో లైనింగ్ పనులు అవసరమని జలవనరులశాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రాబోవు ఖరీఫ్ లో సాగునీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయుటకు అత్యవసరమైన పనులను గుర్తించి వాటి అంచనాలను తక్షణమే సమర్పిస్తే, వాటిని ఉపాధి హామీ పథకంలో మంజూరుచేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ డి.రవికుమార్, కురుపాం సబ్ డివిజన్ మరియు సహాయక ఇంజనీర్లు జి.వి.రఘు,జి.భావన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న డాక్టర్ శిరీష

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 27.** అల్లూరి జిల్లా కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముంచంగిపుట్టు మండలం, కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి పి శిరీష అల్లూరి జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ చేతులమీదుగా ఉత్తమ వైద్యాధికారిణిగా ప్రశంస పత్రం అందుకున్నారు. అల్లూరి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా.. వైద్యురాలిగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన తన సేవలను ప్రభుత్వం గుర్తించిందని, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఇది తన విధుల పట్ల మరింత బాధ్యతను పెంచిందన్నారు. వైద్యాధికారిణి శిరీషకు ఉత్తమ అవార్డు రావటం పట్ల కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ప్రారంభమైన శంబర జాతర...





- దర్శించుకున్న జిల్లా కలెక్టర్
- ఏర్పాట్లు పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్...

**కురుపాం /పార్వతీపురం, జనవరి 27 :** శంబర జాతర సోమవారం ప్రారంబమైంది . జనవరి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు శంబర పొలమాంబ జాతర జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ సోమవారం ఉదయాన్నే కుటుంబ సమేతంగా పొలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. సాంప్రదాయక రీతిలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతర ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. తాగు నీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూ లైన్ లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన అన్నారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా నిర్వహించాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం పర్యవేక్షణ పక్కాగా ఉండాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద సురక్షిత చర్యలు పట్ల దృష్టి సారించాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారి నారాయణ రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన గ్రామాల్లో ఏ.సి.ఎం 5 దోమల మందు పిచికారి.





**గుమ్మలక్ష్మీపురం 27,పెన్ పవర్ :** దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలకు సోమవారం నాడు మలేరియా దోమల మందు పిచికారి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మలేరియా జ్వరాలు అధికంగా ఉండటం వలన ఏ. సీ.ఎం. 5% అనే దోమల మందు 1) పూస బడి, 2) అచ్చభ, 3) కంభగూడ గ్రామాల్లో ఇంటి లోపల గోడలపై పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి, దుడ్డుకలు ప్రాథమిక కేంద్ర ఎం.పీ.హెచ్. ఈఓ.:-సత్యరాజు, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్:- పి. శేఖర్, హెల్త్ అసిస్టెంట్ :- పి. గోవిందరావు, తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ :- బచ్చుల. రమేష్, వార్డ్ మెంబర్ :- కోలక. కృష్ణారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వికలాంగునికి ట్రై సైకిల్ ను పంపిణీ చేసిన కలెక్టర్...



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 27 :** జిల్లా ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ఎంతో మంది లబ్దిపొందుతున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం కోటసీతారాంపురం గ్రామానికి చెందిన సీతారాములు (80సం.లు) , తాను వికలాంగుడునని, నడవలేనందున తనకు ట్రై సైకిల్ ను మంజూరుచేయాలని కలెక్టర్ కు అర్జీని అందజేశారు. అర్జీదారుని సమస్యను సావధానంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే ట్రైసైకిల్ ను మంజూరుచేసి, లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బదిలీ...!



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి27:** మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో శ్రీనివాస్ జిల్లాలోని అడ్డతీగల మండలానికి బదిలీ అయినట్టు తెలుస్తుంది. కాగా మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ నూతన ఏపీఓగా గూడెంకొత్తవీధి మండలం నుండి టి.అప్పలరాజు బదిలీపై వస్తున్నట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా ఇటీవల కాలమే మండలానికి ఏపీఓ గా వచ్చిన శ్రీనివాస్ ఆకస్మికంగా అడ్డతీగల మండలానికి బదిలీ కావడంపై ఆసక్తికర చర్చ సాగుతోంది.

# ప్రమాదకరంగా చెప్తా



**ఏలూరు పెన్ పవర్ జనవరి 27:** పెదపాడు మండలం పాత ముప్పర్రు గ్రామంలో పాఠశాలకు వెళ్లే రహదారిలో చూప్తా ప్రమాదకరంగా మారింది డ్రైనేజీ పై కప్పుగా ఏర్పడి చేసిన చెప్తా భారీ వాహనాల రాకపోకలు కారణంగా దెబ్బతిని ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మార్గం గుండా వెళ్లే విద్యార్థిని విద్యార్థులు, స్థానికులు ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పై శిథిలమైన పలకను మార్చాలని వారంతా కోరుతున్నారు.

# ఉద్యానశాఖ రిసెర్చ్ స్టేషన్ లో శిక్షణ కార్యక్రమం





- భూసార పరీక్షల ఆధారంగానే మెరుగైన ఫలితాలు
- సైంటిస్ట్ బిందు :-

**చింతపల్లి పెన్ పవర్ జనవరి27:-** ఉద్యానశాఖల ఆధ్వర్యంలో హార్టికల్చర్, వ్యవసాయ అసిస్టెంట్లకు పసుపు, మట్టి పరీక్షావిధానాలపై సోమవారం శిక్షణాకార్యక్రమం భూసార పరీక్షలనుఆధారంగా చేసుకునినిర్వహించారు సాగుకు అవసరమైన పోషకాలు అందిస్తే మెరుగైన పలితాలు పొందవచ్చని ఉద్యానశాఖ రిసెర్చ్ సైంటిస్ట్ బిందు పేర్కొన్నారు. 2.0 ప్రాజెక్టులో భాగంగా చింతపల్లి ఉద్యానశాఖ రిసెర్చ్ స్టేషన్ లో డిజిటల్ గ్రీన్ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సైంటిస్ట్ బిందు మాట్లాడుతూ మట్టి పరీక్షల వల్ల దాని నాణ్యత తెలుస్తుందన్నారు. వీటిలో లోపాలుంటే.. వాటిని రైతులు సరిచేయాల్సిన అసరం ఉందన్నారు. ఉద్యానశాఖ అధికారి పరకర్ణ మాట్లాడుతూ పసుపు ఉత్పత్తిని మార్కెటింగ్ చేసేందుకు పరీక్షలు ఎంతో దోహదం చేస్తుందన్నారు. అదేవిధంగా జిల్లా ఉద్యానశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పసుపు నాణ్యత నిర్ధారణ ప్రయోగశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్ గ్రీన్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులకు మెరుగైన ధరలను పొందేందుకు ఫిబ్రవరిలో ప్రత్యేక పసుపు కొనుగోలు-అమ్మకందారుల సమావేశం నిర్వహించే ప్రణాళికలను ప్రకటించారు. మార్కెట్లో మెరుగైన అవకాశాలను పొందేందుకు ముందుగా కర్కుమిన్ విలువలనుఈప్రయోగశాలలో పరీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చింతపల్లి, కొయ్యూరు, జీకేవీధి మండలాలకు చెందిన పంచాయతీ హార్టికల్చర్, వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# 66 మెట్రిక్ టన్నులు పార్చిమెంటు ఐటిసి విక్రయం



ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ వెల్లడి.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 27.** చింతపల్లి ఎకోపల్పింగ్ యూనిట్ నుండి 66 మెట్రిక్ టన్నుల పార్చిమెంటు కాఫీని ఐటిసి సంస్థకు విక్రయించామని ఐటిడిఏ పి ఓ వి.అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.గిరిజన కాఫీ రైతులకు మంచి గిట్టుబాటు ధర అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. బెంగుళూరు కుసాలినగర్ లోని ఐటిసి కంపెనీకి విక్రచిస్తున్నామన్నారు. మొదటి విడతలో 6.టన్నులు పార్చిమెంటును కిలో రూ.450 లకు పంపించగా రవాణా ఖర్చులు,ఎగుమతి,దిగుమతి ఖర్చులు పోన 418 రూపాయలు వచ్చాయన్నారు.రెండవ విడతలో 20.టన్నుల పార్చిమెంటును రూ.452 రూపాయలు చొప్పున 20. టన్నులు ఎగుమతి చేసామని ఖర్చులుపోను రూ.436 మిగిలిందన్నారు.మూడవ విడతలో 40 టన్నుల పార్చిమెంటును 468 రూపాయలు కు పంపించామన్నారు.ప్రతీ విడతకు ఐటిసి కంపెనీతో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈమేరకు లభించిన ధరను కాఫీ పళ్లు సరఫరా చేసిన రైతులకు చెల్లిస్తామన్నారు. మరో 30.టన్నుల పార్చిమెంటును ఎగుమతి చేసే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది కాఫీ రైతుల నుండి కిలో కాఫీ పళ్లుకు రూ.44లకు మాక్స్ సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు. పార్చిమెంటు విక్రయించగా వచ్చిన ధరలో రవాణా ఎగుమతులు,దిగుమతులు పోను వచ్చిన లాభాలను రైతులకు బోనస్ రూపంలో చెల్లిస్తామన్నారు.



# నూతన అంగన్వాడీ కేంద్రాలకు హెల్పర్ల నియామకం



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 27:** కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తగా మంజూరైన అంగన్వాడీ కేంద్రాలకు నూతనంగా ఎంపికైన హెల్పర్లకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.వి ప్రవీణ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా డప్పులగుంట/ దవడ గొయ్యి అంగన్వాడీ కేంద్రానికి గెమ్మెల రోజా, అలాగే ఇర్లవాడ / బి. కొత్తూరు అంగన్వాడీ కేంద్రానికి రెల్లి మహాలక్ష్మి, అలాగే జోగంపేట అంగన్వాడి కేంద్రానికి వంతల కాంతమ్మ అంగన్వాడి హెల్పర్లుగా ఎంపిక అవడంతో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా పోతురాజు గుమ్మలు/ రాజులపాడు అంగన్వాడీ కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న ఒకే ఒక్క అభ్యర్థి గెమ్మెల లలిత స్థానికేతరాలుగా గుర్తించి, తిరస్కరించినట్టు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా తమ రాజులపాడు మారుమూల గ్రామం కావడంతోనే కుల నివాస ధ్రువీకరణ పత్రాలను సకాలంలో చేయించుకోలేకపోయామని, ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో పరిగణలోకి తీసుకొని, ఒకే ఒక్క అభ్యర్థిగా ఉన్న తనను రాజుల పాడు అంగన్వాడీ హెల్పర్ గా నియమించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతినివ్వనున్నట్టు గెమ్మెల లలిత “పెన్ పవర్” తో తన ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యతో పాటు నైతిక విలువ నేర్పించడమే

ప్రజ్ఞ ప్లే స్కూల్ లక్ష్యం పిళ్లా విజయ్ కుమార్




**భీమిలి,పెన్ పవర్, జనవరి 27** :విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించడమే ప్రజ్ఞ ప్లే స్కూల్ లక్ష్యమని ప్రజ్ఞ విద్యాసంస్థల అధినేత పిల్ల విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పిల్లలకు సామాజిక సేవపై అవగా హన కల్పించేందుకు స్థానిక హ్యాండ్స్ టు హెల్ప్ వైజాగ్ ఓల్డ్ ఏజ్ హోమ్ లోని పెద్దలకు కావల సిన నిత్యవసర సరుకులను అందించడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులకు బాల్యం నుండే సామాజిక, నైతిక విలువలపై అవగాహన కల్పించాలని ఇటువంటి కార్యక్రమాల్ని రూపొందించిన మేనే జ్మెంట్ డైరెక్టర్ పిల్ల కృష్ణ పృద్వితో పాటు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. హ్యాండ్స్ టు హెల్ప్ సొసైటీ ఫౌండర్ చైర్మన్ చి న్ని వెంకట్ మాట్లాడుతూ ఇటువంటి చక్కని కార్యక్రమంలో తమను కూడా భాగస్వామిని చేసినందుకు అదృష్టంగా భావిస్తున్నామని అ న్నారు. విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ ఫాజిల్ మాట్లాడుతూ చిన్నారుల చేత ఇలాంటి కార్య క్రమం చేయడం హర్షినియమన్నారు, తమ యువ డాక్టర్ బృందం కూడా త్వరలో ఒక మం చి కార్యక్రమం ద్వారా చిన్నారులకు వైద్య పరం గా సేవలు అందించేందుకు ప్రయత్నిస్తామన్నా రు. విశాఖ ఓల్డ్ ఏజ్ హోమ్ లోని పెద్దల ఆశీర్వా దాలు ప్రజ్ఞ స్కూల్ విద్యార్థులకు ఎప్పుడు ఉం డాలని కాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వీ డిజిటల్ న్యూస్ బ్యూరో చీఫ్ ఎమ్మెస్సార్ ప్రసాద్, డా" కోన బాబురా వు,మహా శ్రీను, బి రాము,కె ధర్మారావు, శంకర్, సంతోష్,పి.గణేష్, చైతన్య తదితరులు. పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 79 ఫిర్యాదులు





**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 27 :**
ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 79 ఫిర్యాదులు రావడం జరిగినది,ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్. ఆదేశాలతో డిసిపి-01 శ్రీమతి అజితా వెజెండ్ల, ఐ.పి.ఎస్., మరియు డిసిపి-02 శ్రీమతి మేరీ ప్రశాంతి,ఐ.పి.ఎస్.గార్లు నగర సబ్-డివి జన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పె క్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొ నీ, ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమా నికి 79 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వా రా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసినా రు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మా ట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబం ధిత పోలీసు అధికారు లతో తక్షణమే వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమ స్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశా లు ఇవ్వడమైనది.ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్ర మంలో ఫిర్యాదుదా రులు ఇచ్చిన ఫిర్యాదుల లో కుటుంబ కలహా లు, భూవివాదా లు,భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబం ధించిన ఫిర్యాదులు ఉన్నా యి.

# భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలి..





● యువతకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్

**కురుపాం , పెన్ పవర్, జనవరి 27** :ఆం.ప్ర. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందే యువత, వారి భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంకల్ప్ మెగా జాబ్ మేళా కార్యక్రమం ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మెగా జాబ్ మేళాకు 282 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరుకాగా, అందులో 68 మంది 24 కంపెనీలకు ఎంపికయ్యారు. అలాగే పీఎం ఇంటర్న్ షిప్ కింద శిక్షణ పొందిన 30 మంది నిరుద్యోగ యువతకు కలెక్టర్, ప్రభుత్వ విప్ తో కలిసి సర్టిఫికేట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన యువతకు, శిక్షణ పొందిన యువతకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆం.ప్ర.రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగం పొందిన యువత చిన్న, పెద్ద ఉద్యోగాలనే తారతమ్యం లేకుండా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని హితవు పలికారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, వారి భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని తెలిపారు. తద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ తో కలిసి వీడివీకెల ద్వారా కుట్టు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లను కలెక్టర్ పంపిణీ చేశారు.

ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగ యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమె ఆకాక్షించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ జాబ్ మేళాల ద్వారా కురుపాం నియోజకవర్గ పరిధిలోని యువత ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ప్రజా ప్రతినిధులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జూనియర్ కళాశాల సిబ్బంది, నిరుద్యోగ యువత, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ ధన్ వికాస్ కేంద్రాలు హబ్ లను మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి







● కుటుంబాలకు ఆర్థిక ఆసరా గా నిలబడాలి
● ఐటీడీఏ పీవో వి. అభిషేక్

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 27:** గిరిజన మహిళలు వన్ ధన్ వికాస్ కేంద్రాలు హబ్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటిడిఏ ప్రాజెక్టు వి .అభిషేక్ పేర్కొన్నారు. అన్నవరంలో ఏర్పాటు చేసిన వన్ ధన్ వికాస కేంద్రం హబ్ భవనాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో 106 వీడియో ఉన్నాయని చెప్పారు. పివిటిజి ల కోసం 8, ఇతర గిరిజన సామాజిక వర్గాలకు 98 వన్ ధన్ వికాస కేంద్రాలు లను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా కొన్ని వన్ ధన్ వికాస కేంద్రాలులను అనుసంధానం చేసి11 వన్ ధన్ వికాస కేంద్రాలు హబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ముందుగా అడ్డాకుల తయారీ వన్ ధన్ వికాస కేంద్రాలు ను పాడేరులో ఏర్పాటు చేయడం జరిగిందని అది విజయవంతంగా జరుగుతోందన్నారు. అదే స్ఫూర్తితో 11 మండలాల్లోవన్ ధన్ వికాస కేంద్రాలు లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గిరిజన మహిళలు విడివికలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఆర్థిక స్వాలంబన సాధించి కుటుంబాలకు ఆసరాగా నిలవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఎస్ సహాయ ప్రాజెక్టు అధికారులు వీఎస్ ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ పిడి వి. మురళి, ఐటిడిఏ పరిపాలన అధికారి ఎం. హేమలత,వెలుగు సిబ్బంది వీడి వీకే సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ పే రాజ్యాంగం దివస్ చర్చా. - పాల్గొన్న డా. కేఎన్ఆర్





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 27**
గంగవరం మండలంలో రాజ్యాంగం దివస్ కార్యక్రమం మండల అధ్యక్షుడు పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా కన్వీనర్ డా. కరణంరెడ్డి నరసింగరావు యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దోని నాగరాజు ముఖ్య వక్తగా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ములకలపల్లి ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టిన ఘనత ప్రదాని మోదీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కి ద్రోహం చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో 64వ వార్డు అధ్యక్షుడు గరికిన మాధవి , 65వ వార్డు అధ్యక్షుడు రంజిత్ , అనురాగ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు అందరితో కలిసి టీ తాగారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వంశీ ,ఎస్.సి సంఘం నాయకులు 80 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంబర యాత్ర ఏర్పాట్లు పరిశీలన....



క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారు



**కురుపాం, పెన్ పవర్, జనవరి - 27,**
పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ పోలీస్ స్టేషన్ లిమిట్స్ శంబర గ్రామంలో తేది 27,28,29న మూడు రోజులపాటు అంగరంగ వైబవంగా జరగబోయే ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా,గిరిజన దేవతగా పేరు గాంచిన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా శంబర గ్రామంను సందర్శించి శంబర గ్రామంలో జరుగుతున్న బందోబస్ట్ ఏర్పాట్లు,బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రతీ పాయింట్లు జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ గారు స్వయంగా పర్యవేక్షించారు.

సిరిమాను తిరిగే ప్రాంతాలను, ఆలయం పరిసర ప్రాంతాలు, అలాగే క్యు లైన్లు , బారికేడ్స్ ఏర్పాట్లును, పార్కింగ్ స్తలాలు, ట్రాఫిక్ మోనటరింగ్ తదిర ఏర్పాట్లును జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు సందర్శించారు. సిరిమాను, పూజారి తరలింపులో ఎటువంటి ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో బందోబస్తు నిర్వహించే అధికారులు,సిబ్బంది విధులు గురించి అడిగి తెలుసుకొని పరిశిలించి అధికార్లుకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. షిఫ్ట్ డ్యూటీలకు హాజరయ్యే అధికారులు,సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి దర్శనం కోసం ఆలయం వెనుక భాగం నుండి ఎవ్వరినీ, ఎట్టి పరిస్థితుల్లోను అనుమతించవద్దని జిల్లా ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు.

ప్రదానంగా సిరిమాను చూసేందుకు ఆంధ్రప్రదేశ్ మరియు ఓడిస్సా రాష్టాల నుండి బక్తులు వచ్చే ఆస్కారం ఉన్నందున, బక్తులు తాకిడి ఎక్కువ అయ్యే సమయంలో బందోబస్ట్ ను సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే సిరిమాను తిరిగే రూట్ మోత్తంను తిరిగి పరిశిలించి ఎటువంటి అవాంచనీయ సంగటనలు జరగకుండా అదేసమయంలో బక్తులుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, సిరిమాను జాతరను నడిపించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అదనపు ఎస్పీ డా ఓ. దిలీప్ కిరణ్ గారు,పార్వతీపురం %ూ్యూ% అంకిత సురాన,%్రూా% గారు, ఏఆర్ డీ ఎస్పీ థామస్ రెడ్డి, ఏ ఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బి సిఐ రంగనాథం, సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ మరియు పలువురు సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.
పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్
పార్వతీపురం .



## సమాచార శాఖలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.మణిరా మ్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 27 :**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం స్థానిక మురళీనగర్ వద్ద గల ప్రాంతీయ సం యుక్త సంచాలకులు వారి కార్యాలయంలో ఆ దివారం ఉదయం ప్రాంతీయ సంయుక్త సంచాల కులు వి.మణిరామ్ జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.కార్యా లయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. స్వీట్స్ పంచి పెట్టారు.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాస నాయుడు




సంపూర్ణమద్దతుతెలిపిన 'అపస్'

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 27:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన గాదె శ్రీనివాసులు నాయుడుకి ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. విశాఖపట్నంలోని దశపల్లా హిల్స్ లోని మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ కార్యాలయంలో ఆఫర్స్ ఉత్తరాంధ్ర నియోజకవర్గ స్థాయిలోని శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం పార్వతీపురం మన్యం అనకాపల్లి వైఎస్ఆర్ పాడేరు జిల్లాల ముఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు శవన్న బాలాజీ అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో గతంలో పిఆర్టియు ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా నిరంతరం ఉపాధ్యాయులకు సేవలు అందిస్తున్న, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న గాదే శ్రీనివాసులు నాయుడు కి శాసన మండలి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపరుస్తూ ఉత్తరాంధ్ర నియోజకవర్గ స్థాయిలోనే ఉమ్మడి శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాల ప్రతినిధులు ఆమోదంతో రాష్ట్ర కార్య వర్గం తీర్మానం చేయడం జరిగింది. త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీనివాస్ నాయుడుని బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ గాదె శ్రీనివాసులు నాయుడు ఉపాధ్యాయులకు ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ విద్యా రంగా మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ ఉంటారని, అలాంటివారికి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వి సత్య నారాయణ,రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు, ఆనందరావు, రామనాయుడు, ఎంపీ శ్రీనివాసరావు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, పాడేరు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, త్రినాధమూర్తి, శివరాం ప్రసాద్, శ్రీనివాసరావు, వివిజె సుబ్రహ్మణ్యం, నాలి చంద్రశేఖర్, సత్యనారాయణ, అప్పలరాజు, బాలాజీ తదితరులుపాల్గొన్నారు.

## రాజ్యాంగం దివస్ కార్యక్రమంలో - దలితులతో కలసి భోజనం చేసిన డా. కేఎన్ఆర్ , నాగరాజు ,ప్రకాష్ , ముసలయ్య,లక్ష్మీ






**గాజువాక: పెన్ పవర్ ,జనవరి 27:**పెదగంట్యాడ మండలంలో రాజ్యాంగం దివస్ కార్యక్రమం నియోజక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షుడు కొంకి వరలక్ష్మీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దోని నాగరాజు ,ముఖ్య వక్తగా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ములకలపల్లి ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దివస్ కార్యక్రమం చేపట్టామని అన్నారు. అందులో భాగంగా గాజువాకలో తొమ్మిది ఎస్.సి కోలనీల్లో సభలు ఏర్పాటు చేసి రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు అందించిన హక్కులను గుర్తు చేస్తూ ఆయన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టులతో కలిసి ఏ విధంగా ఎన్నికల్లో ఓడించారో వివరించామని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోదీ సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ముసలయ్య ,కూటమి నాయకులు పెంటారావు ,వంశీ ,ఎమ్ ఆర్ పియస్ దీపక్ ,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.దళితులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన కూటమి నాయకులను అందరూ అభినందించారు. కార్యక్రమంలో 150 మంది ఎస్.సి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అనధికార లేఔట్లలో నివాస స్థలాలు కొనవద్దు

వి.ఎం.ఆర్.డి.ఎ చైర్పర్సన్ ఎం.వి ప్రణవ్ గోపాల్




**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జనవరి 27** :సగటు మధ్యతరగతి మనిషి జీవిత కాలం కష్ట పడి కూడబెట్టిన సొమ్ముతో అనధికార లేఅవు ట్లల్లో నివాస స్థలాలు కొని తదుపరి ఇబ్బందు లు పడేకంటే చక్కగా అధీకృత సంస్థల వద్ద వి ఎం ఆర్ డి ఎ అప్రూవ్డ్ స్థలాలు కొనమని అంద రికి విజ్ఞప్తి చేస్తున్నామని వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్ప ర్సన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఒక ప్రకటనలో తెలి పారు. అదేవిధముగా ఇటీవల ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్" లేఅవుట్లలో మధ్యతరగతి ప్రజలకు 150, 200 మరియు 240 చ.గల విస్తీర్ణములలో విశాఖ జిల్లా రామ వరం,పాలవలస,గంగసాని అగ్రహారం, అనకాప ల్లి జిల్లా అడ్డూరు మరియు విజయనగరం జిల్లా గరివిడి వంటి ప్రాంతాలలో అన్ని మౌలిక వసతు లతో, అందుబాటు ధరల్లో లభ్యమవుతున్నా యన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప సంచా లకులు ఎస్.వి.రమణ





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 27 :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయం లో ఆదివారం ఉదయం ఉప సంచాలకులుఎస్. వి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ సి బ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలి పారు.అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పౌరసంబంధాల అధికారి డి.నారయణ రావు, సహాయ పౌరసం బంధాల అధికారి వి.శ్రీనివాసరావు, యం.కిషో ర్, సీనియర్ సహాయకులు వి.మాధవి, ఎవియ స్ కె.వెంకటరావు ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

## ముంచంగిపుట్టులో రసాభసాగా సర్వసభ్య సమావేశం.






- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 27.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం రసభాసగా జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదిక వివరాలను సభలో చదివి వినిపించారు. మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్పంచులు ఎంపిటిసిలు అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ.. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో రహదారి సౌకర్యం, వ్యవసాయం, జలజీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులను, పీఎం జన్ మన్ గృహాలు నిర్మాణాలపై, మంచినీటి సమస్యల కల్పనకు అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రెవెన్యూ అధికారులు భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారం కావడానికి సర్వసభ్య సమావేశం మంచి వేదిక అని, ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీ సాయి హర్ష మాట్లాడుతూ.. మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు నివేదిక సమర్పించారని, ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సర్వసభ్య సమావేశంలో తహసిల్దార్, ఎస్ ఎం ఐ ఏఈ, కాఫీ ప్రాజెక్ట్ వారు హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే, ఎంపీడీవో అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు శాఖపరమైన నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, భాగ్యవతి, వివిధ పంచాయతీల, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకలో స్వాతంత్ర్య సమరయోధుని కుటుంబం.





- భారత స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని పోరాటం వెలకట్టలేనిదని వక్తలు కీర్తి.
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని విగ్రహం ఏర్పాటుకు కృషీ చెయ్యాలి.
- బ్రిటిషర్లకు, ముఠాదారులకు వ్యతిరేకంగా గళం విప్పిన గిరిజన పోరాట యోధుడు.
- బ్రిటిషర్ల చేతులు నరికిన కేసులో జైలు జీవితం గడిపిన మాగ క్రిసేని.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 27.**మండల కేంద్రంలో గల ప్రజా పరిషత్ ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవము వేడుకలో స్వాతంత్ర్య సమరయోధుడు కుటుంబీకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగలను స్మరిస్తూ, ముంచంగిపుట్టు మండలం, లబ్బూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని సేవలను కూడ కొనియాడారు. మహాత్మాగాంధీ, డాక్టరు బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీ సాయి హర్ష మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలోకి వచ్చిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారాన్నారు. నేటి యువత కూడ భాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థినులను ఉద్దేశించి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని విగ్రహ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాతానన్నారు. తదనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు వారసులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో బిర్సాముండా, కొమురం భీం, గాం టం దొర్ర, గాం మల్లు దొర, వీరన్న పడాల్, మర్రి కామయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు ఎంతోమంది గిరిజన నాయకులు స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యారని, అందులో వారితో పాటు దశబ్దకాలం పాటు ఆంగ్లేయులపై పోరాటం చేసిన ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసేని ఒకరు అన్నారు. బ్రిటిషర్ల దురాగతలపై, ముఠాదారి వ్యవస్థ పై తిరగబడ్డారన్నారు. గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్న ముఠాదారి వ్యవస్థపై మాగ క్రిసేని తిరుగుబాటు కార్యక్రమం చేపట్టి గిరిజనులకు చైతన్య పరుస్తూ ఆంగ్లేయులకు, ముఠాదారులకు సుంకం, శిస్తులు కట్టొద్దని గిరిజనులకు చైతన్య పరిచారన్నారు. 1930 -40 ప్రాంతంలో దశాబ్దాల కాలం పాటు బ్రిటిషర్లపై పోరాటం చేసి పలుమార్లు అరెస్ట్ అయ్యి జైలుకెళ్లి వచ్చారని, బ్రిటిషర్లపై పోరాటంలో స్థానికుల సహాయంతో అజ్ఞాతంలో ఉంటూ, కొండలో గుహలో తల దాచుకుంటూ, అడవుల్లో ప్రత్యేక స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఉండేవారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రీసేని విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కోడా కృష్ణమూర్తి, సీహెచ్ రత్నకుమార్, మండల మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు బలరం, మాజీ సర్పంచ్ ముల్యా, స్వాతంత్ర్య సమరయోధుడు మాగ క్రిసెని వారసులు కిరసాని జీనబందు, కిరసానీ రామదాసు, కిరసాని లైకోన్, కిరసాని పద్మనాభం, చందు తో పాటు మండలంలో గల వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## చింతపల్లిలో హెల్మెట్ ధరించని వాహనదారులకు కొరడా :-

చింతపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 27 :-** చింతపల్లి లో సోమవారం నాడు పాత బస్టాండ్ సమీపంలో వాహనదారులను తనిఖీ చేయగా ఎస్ఐ మరియు సిబ్బంది బైకులపై హెల్మెట్ ధరించని వాహన దారులు పదిమందిపై కేసులు నమోదు చేశారు .

ఈ సందర్భంగా ఎస్. ఐ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు, వాహనం ఇన్సూరెన్స్ పేపర్ లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయడం ప్రాణాలు మీదకు తెచ్చుకోవడమేనని, నాణ్యమైన హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్ పై ప్రయాణించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని. మనకోసం ఇంటిలో భార్యా పిల్లలు ఎదురు చూస్తుంటారని , క్షేమముగా ఇంటికి తిరిగి వెళితే వారు ఆనందంతో ఉంటారన్నారు. కొంతమంది హెల్మెట్లు ఉన్నప్పటికీ వాటిని ధరించకుండా బండికి ఒకవైపున తగిలించి ప్రయాణం చేస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరిలోవ హెల్త్ సిటీ లో అనధికార పార్కింగ్

- రోగుల రాకపోకలకు ఇబ్బందిగా ప్రవేటు బస్సులు
- మత్తు పానీయాలకు మరుగు గా బస్సులను వాడుకుంటున్న మందుబాబులు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 27:** ఆరిలోవ హెల్త్ సిటీ లో ప్రవేటు వాహనదారులు రోడ్డులకు ఇరువైపులా ప్రవేట్ బస్సులను నిలుపుతున్నారు. అరిలోవ హెల్త్ సిటీలో ప్రవేటు బస్సుల నిలుపుదల నిషేధం ఉన్నప్పటికీ ప్రైవేటు వాహన బస్సు యజమానులు బస్సులను నిలుపుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రవేట్ బస్సులు కారణంగా అత్యవసర సర్వీసు వాహనాలకు రోగులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొందరు బస్సులను చాటు చేసుకుని మద్యపానాలు సేవించడం పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ అడిగిన వారిపై వారు ఎదురు దాడి చేస్తున్నారు. సమీపంలోని హాస్పిటల్ యాజమాన్యం బస్సులను ఈ ప్రాంతం హాస్పటల్ లోపు వచ్చేవారికి మాత్రమే తప్ప పార్కింగ్ స్థలం కాదని బస్సులను నిలిపిన వారిపై చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

# రీజినల్ ఇన్వెస్టర్స్ టూరిజం సమ్మిట్ వేదిక





**పలువురు నేతలు,అధికారులు మాట్లాడిన అంశాలు**

**పర్యాటక అభివృద్ధికి కొన్ని సడలింపులు అవస రం: రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు**

**స్టాపర్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 27. :**అదే మరి నేనే ముందు వచ్చేస్తాను వచ్చేసారు

రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడు తూ రాష్ట్రంలో టూరిజంను అనుకున్న స్థాయి లో డెవలప్ చేయకపోవడం విచారకరమన్నా రు. పర్యాటక అభివృద్ధికి కొన్ని సడలింపులు అవసరమన్నారు. పర్యాటకులు కేవలం టీ, కాఫీలు తాగేందుకు రారు కదా అని పేర్కొన్నా రు.వినోదరంగంలో ఉన్న నిబంధనలు తొలగిం చేందుకు ప్రయత్నించాలని, వనరులు సరిగా వాడుకుంటే పర్యాటకంగా ఏపీకి మంచిపేరు వస్తుందని సూచించారు. పర్యాటకశాఖలో పెట్టుబడులు పెట్టేవారికి ఆటంకాలు లేకుండా చూడాలని తెలిపారు పర్యాటక అభివృద్ధికి ఉన్న వనరులన్నీ వాడుకునేలా చూడాలి అని ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఏపీ టూరిజంకు అజయ్ జైన్ రూపంలో మంచి సెక్రటరీ వచ్చారని భావిస్తున్నా నన్నారు. రాష్ట్రంలో విశాఖపట్టణం చాలా కీలకమైన ప్రదేశం అన్నారు. ఇక్కడ అనేక సైట్ సీయింట్ స్పాట్లున్నాయన్నారు. గోవాకన్నా విశాఖనే బెటర్ అని తాము భావిస్తున్నామ న్నారు. నర్సీపట్నం సమీపంలో లమ్మసింగికి వేలాదిగా పర్యాటకులు వస్తున్నారని, కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయం అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన గెస్ట్ హౌస్ 6 ఏళ్లు అయినా పూర్తి చేయలేదన్నారు. బాత్ రూమ్స్, టాయిలెట్స్, కనీసం వసతి సౌకర్యాలు, రెస్టారెంట్లు లేవన్నారు. లమ్మసింగి లాంటి ప్రాంతాల్లో వసతి సౌకర్యం కల్పించాలని మంత్రి దుర్గేష్ ను కోరారు. పాడేరు అమ్మవారి దేవాలయాన్ని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పార్కును, పురాతన బొజ్జన్నకొండను మరింత వృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్మనీ మాదిరిగా విశాఖలోని ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు చిన్న చిన్న హట్స్ వేయాలని కోరారు. 1(17) చట్ట ప్రకారం ట్రైబల్ ఏరియాలో ఇన్వెస్ట్ మెంట్స్ ట్రైబల్సే చేయాలి. కానీ అంత ఇన్వెస్ట్ మెంట్ ట్రైబల్స్ చేయగలరా అని ప్రశ్నించారు. సడలింపులు ఇస్తే ఇన్వెస్టర్లు ముందుకు వస్తార న్నారు. యాక్ట్ లో మార్పులు తీసుకురావాల్సి వస్తే అధికారులు సంబంధిత చట్టంపై అధ్య యనం చేయాలన్నారు. యారాడ సమీపంలో అద్భుతమైన బీచ్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడ రిసార్ట్స్ లు కట్టాలని తెలిపారు. ఇన్వెస్టర్లకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్లు, ఏపీటీ డీసీ అధికారులను ఆదేశించారు. విశాఖ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలను ప్రోత్సహించా ల్సిన అవసరముందన్నారు. స్థానికంగా టెంపు ల్ టూరిజాన్ని డెవలప్ చేయాలన్నారు. లిమంత్రి కందుల దుర్గేష్ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని తపనపడుతున్నారని స్పీకర్ అయ న్నపాత్రుడు తెలిపారు,జీడీపీతో పాటు అత్యధి క ఉద్యోగావకాశాలను కల్పించే ఏకైక రంగం పర్యాటక రంగం: పర్యాటక శాఖ సెక్రటరీ అజ య్ జైన్, రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు పర్యాటక శాఖ అభివృద్ధికి తోడ్పా టు నిస్తున్నారన్నారు. వారి ఆలోచనలతో ఇప్ప టికే విజయవాడలో ఒక ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వ హించామని, ప్రస్తుతం రెండో సమ్మిట్ నేడు విశాఖ లో నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్ లో ఒకే ఒక ఇజం ఉంటుంది అదే టూరిజం అన్నారు. అత్యధిక దేశాలు ఆదాయార్జన కోసం టూరిజం రంగం పైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు. వియత్నాం, థాయిలాండ్, కంబో డియా, మలేషియా, ఇండోనేషియా దేశాలు అత్యధిక జీడీపీతో పాటు ఉపాధి అవకాశాలను టూరిజం రంగం ద్వారా అందిస్తున్నాయన్నారు. పర్యాటక రంగం ద్వారా రాబోయే 5 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించా లన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు.రాష్ట్ర ప్రకృతి సహజ సౌంద ర్యాలను తిలకించి, ఆహ్లాదకరమైన అనుభూతి ని, అనుభవాలను పర్యాటకులకు అందించే రంగం పర్యాటక రంగం అన్నారు. స్వదేశీ దర్శన్ 2 ద్వారా 15 పర్యాటక గమ్యస్థానాలను కచ్చితంగా సందర్శించాలని కేంద్రం అన్నట్లు అజయ్ జైన్ తెలిపారు. విజన్ 2047 డాక్యుమెంట్ లో సైతం పర్యాటక రంగానికి ముఖ్యమంత్రి అగ్ర ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. స్టాంప్ డ్యూటీ, టాన్స్ఫర్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయిస్తూ విడుదల చేసిన నూతన పర్యాటక పాలసీ 2025-29 అద్భుతంగా ఉందని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా కోరుకుం టున్న పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా దక్కడం శుభపరిణామన్నారు. పరిశ్రమకు దక్కే రాయితీలన్నీ పర్యాటక రంగానికి దక్కడం గొప్ప విషయమన్నారు. టూరిజం రంగంలో పెట్టుబ డులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని అజయ్ జైన్ ఇన్వెస్టర్లకు సూచించారు. ప్రభు త్వం తరపున పెట్టుబడిదారులకు సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపారు.ఈజ్ ఆఫ్ డూయింగే కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ తమ విధానం అని సీఎం చెప్పడం పర్యాటక రంగానికి ఊతమిస్తుందన్నారు. పర్యాటక శాఖ మంత్రిగా కందుల దుర్గేష్ చురుకుగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. ఇన్వెస్టర్లకు తాము 24/7 అందు బాటులో ఉంటామని, ఏ సందేహాన్నైనా తాము నివృత్తి చేస్తామన్నారు. వారానికి 90 గంటలు కాదు రోజుకు 24 గంటలూ తాము కష్టపడతా మన్నారు. ఈ సందర్భంగా రిలీజియస్ టూరి జంను ప్రమోట్ చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. విశాలమైన సముద్రతీరం ఉన్న ఏపీలో బీచ్ టూరిజంపై దృష్టిసారిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో బీచ్ లున్నాయని, ప్రాథమిక మౌలిక వసతులు క ల్పించి వాటర్ స్పోర్ట్స్ ను ప్రారంభించాల్సి ఉం దని అన్నారు. మాల్దీవుల్లో ప్రతి 20 మీటర్లకు ఒక ఫైవ్ స్టార్ హోటళ్లున్నాయని, మర రాష్ట్రం లో కూడా ఆ తరహా మౌలిక వసతులు కల్పిం చాల్సి ఉందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రం లో హోటళ్లు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రావాలని కోరారు. ఈనెల 31న అరకు ఉత్సవం ఉందని, అప్పుడు స్థానికంగా ఉండే అవకాశా లను మరింత ప్రమోట్ చేస్తామన్నారు. సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరముందని తెలిపారు. విశాఖలో 10 టూరిస్ట్ ప్రాంతాలను కలిపి టూరిజం ప్యాకేజీ ఏర్పాటు చేసి అందు లో గైడ్ ను పెట్టి పర్యాటకులకు అవగాహన కల్పిస్తే బాగుంటుందని మంత్రి దుర్గేష్ అన్నట్లు అజయ్ జైన్ వెల్లడించారు. బ్రాండ్ ఏపీని ప్రమో ట్ చేద్దామని పిలుపునిచ్చారు. పర్యాటక రంగం లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న ఇన్వెస్టర్లకు ఈ సందర్భంగా అజయ్ జైన్ ధన్య వాదాలు తెలిపారు. పెట్టుబడి పెట్టేవారికి అవస రమైన అవగాహన కల్పించి, అనుమ తులు ఇచ్చేందుకు పర్యాటక శాఖ అధికారులు నిరం తరం అందుబాటులో ఉంటారని వెల్లడించారు. భవిష్యత్ లో విశాఖపట్టణం అంతర్జాతీయ నగర జాబితాలో చేరుతుందని అజయ్ జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఇన్వెస్టర్లు పెట్టుబడు లు పెట్టేందుకు ముందుకు రావాలి.ఎలాంటి ఆందోళన అక్కర్లేదు,ప్రభుత్వ తరపున సహకా రం అందిస్తాం: ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పర్యాటక రంగం అభివృద్ధిలో కుంటుపడిందన్నారు.రాష్ట్ర పర్యా టకాభివృద్ధి కోసం సీ.ఎం తపన పడుతున్నార న్నారు. నూతన టూరిజం పాలసీ తెచ్చి దేశం లోనే పర్యాటక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. శ్రీకాకుళం నుండి తడ వరకు అద్భుత మైన సముద్రతీరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గండికోట, అఖండ గోదావరి ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. ఎన్ని ఆర్థిక కష్టాలున్నా సీఎం విజన్, ఆలోచనతో పర్యాటకా భివృద్ధి జరుగుతుందన్నారు. ఏపీలో వనరులు పెంచి పర్యాటకాన్ని వృద్ధి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకున్నామన్నారు. టూరిజం కార్పొరేషన్, శాఖ విషయంలో మంత్రి కందుల దుర్గేష్ సహకారం మరవలేనిదన్నారు. టూరిజం ఎండీగా ఆమ్రపాలి రావడం, ఆమె పనితీరు అద్భుతం అని కొనియాడారు. సెక్రట రీగా సీనియర్ ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ రావడం శుభపరిణామమన్నారు. ఏపీటీడీసీపై కొన్ని విమర్శలు వచ్చినప్పటికీ దాన్ని సవాల్ గా తీసుకొని, తప్పులు సరిదిద్దుకొని ముందుకెళ్లాల ని ఉద్యోగులకు సూచించారు. ఏపీటీడీసీకి కేటాయించే టీటీడీ దర్శనాల టికెట్లు రద్దు చేయడం వల్ల ఆదాయం కోల్పోయిందన్నారు. ఏపీటీడీసీకి సంబంధించి విమర్శ కథనాలు రాసే ముందు శాఖను స్పష్టమైన వివరణ అడిగితే వాస్తవాలు తెలిసే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మీడియాను కోరారు. టూరిజం శాఖ లోపాలను ఎత్తి చూపుతూనే ప్రమోట్ చేయాల్సిన అవకా శం మీడియాపై ఉందని తెలిపారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ఎటువంటి ఇబ్బందులు ప్రభుత్వం తరపున తప్పనిసరి సహకారం ఉంటుందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు విశాఖపట్టణంలో విస్తృ త అవకాశాలు విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ హ రీంద్రప్రసాద్, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ హరీం ద్రప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక పెట్టుబడిదా రులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంద న్నారు. ఇన్వెస్టర్లతో కలిసి పనిచేసేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందన్నారు. జీడీపీలో రాష్ట్రం లోనే విశాఖపట్టణం నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. విశాఖ సిటీలో 50 కి పైగా మెగా, 1200కి పైగా మధ్యతరహా, చిన్న పరిశ్రమలున్నాయన్నారు. విశాఖపట్టణంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు విస్తృతమైన అవకాశాలున్నాయన్నారు. ఆకాశమే హద్దుగా వనరులు, అవకాశాలు ఉన్నాయన్నారు. విశాఖ లో అవసరమైన మానవనరులు,జాతీయ, రాష్ట్రీయ విద్యా సంస్థలున్నాయన్నారు. యారా డ, భీమిలీ, సాగర్ నగర్ బీచ్ లను వృద్ధి చేయా ల్సిన అవసరం ఉందన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులతో జాతీయ,అంతర్జాతీయ పర్యాటకు లు వచ్చేందుకు అవసరమైన కనెక్టివిటీ ఉన్న నగరం విశాఖ అని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తవుతుంద ని తద్వారా విదేశాలకు కనెక్టివిటి పెరిగి అంతర్జా తీయ పర్యాటకులు వచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు.వీ.ఎం.ఆర్డీ.ఏ పనితీరుతో ట్రాఫిక్ రహిత,కాలుష్య రహిత నగరంగా మా ర్చుతున్నామన్నారు.వరల్డ్ క్లాస్ హాస్పిటల్స్, స్కూళ్లు, హోటళ్లు, రోడ్లు, హిల్స్,పార్క్ లు ఉన్నాయన్నారు. పరిశుభ్రమైన నగరంగా, పచ్చద నానికి కేరాఫ్ అడ్రస్ గా విశాఖకు పేరుందన్నా రు. న్యూ టూరిజం డెస్టినేషన్ సిటీగా విశాఖ ఉందన్నారు. హెల్త్ టూరిజంకు విశాఖ చిరునా మాగా మారిందన్నారు. పెమా వెల్ నెస్ సెంటర్ కు విశాఖ, వెల్ నెస్ టూరిజానికి పాడేరు, అర కులున్నాయన్నారు.విశాఖలో బుద్దిస్ట్ టూరిజా నికి ప్రతీకగా నిలిచే తొట్లకొండ, బొజ్జనకొండ, పావురాల కొండ, బావి కొండ తదితర ప్రదేశాలు న్నాయన్నారు. ఉత్తరాంధ్రలో సింహాచలం, శ్రీకూ ర్మం, అరసవిల్లి లాంటి ప్రఖ్యాత ప్రదేశాలున్నాయని తెలిపారు. ప్రసాద్ స్కీం ద్వారా సింహాచ లంను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నా రు. విజయవాడలో ఇప్పటికే సీప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం అయిందని తెలిపారు. అరకులో త్వరలోనే సీప్లేన్ ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నా రు. విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగపడేలా బయోడైవర్సిటీ, జూ పార్క్ ,కంబాలకొండ నేషన ల్ పార్క్, మారిటైం, సబ్ మెరైన్, హెలికాప్టర్ మ్యూజియం తదితర ప్రాంతాలను కలిపేలా ఎడ్యుకేషన్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. తద్వారా లోకల్ టూర్ ఆపరేటర్లకు ఉపాధి కల్గుతుందన్నారు. హిస్టారి కల్ టూరిజం, క్యారవాన్ టూరిజం అంశాలను ప్రస్తావించారు.భవిష్యత్ అంతా పర్యాటకానిదే: అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అల్లూరి జిల్లా రెండవ అతిపెద్దదని, 73 శాతం అటవీ, పచ్చని ప్రకృతిలో అలారారే ఈ జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయి. అరకు మొదలుకొని లమ్మ సింగి, మారేడుమిల్లి వరకు పదుల సంఖ్యలో అద్భుతమైన సహజ ప్రకృతి సౌందర్య ప్రదేశా లున్నాయన్నారు. వాటన్నింటిని సర్క్యూట్ గా చేస్తే పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ఇం టర్నేషనల్ టూరిస్ట్ కు గేట్ వేగా విశాఖ ఉంటుం దన్నారు. సోషల్ మీడియా వేదికగా పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పిస్తాం.గిరిజన సం స్కృ తి, సంప్రదాయాలకు నెలవైన అల్లూరి జిల్లాలో రిలీజియస్, వెల్ నెస్ టూరిజంను వృద్ధి చేయవచ్చన్నారు.తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.థిం సా నృత్యం, ఆర్గానిక్ ప్లాంటేషన్లు, అరకు కాఫీ తదితర ప్రత్యేకతలు ఇక్కడి ప్రాంతం సొంతం అన్నారు. పర్యాటక రంగానికి మంచి భవిష్యత్ ఉందన్నారు. మేఘాలయ, మిజోరాంలా అరకు ను సదరన్ రీజినల్ కల్చర్ హబ్ గా చేస్తే బాగుం టుందన్నారు. అరకు చలి ఉత్సవ్ లో ఈ ప్రాంతంలోని కల్చర్ ను, పర్యాటకంగా అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరిస్తామన్నారు. ఇన్వెస్ట ర్లు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఇది మంచి సమయమని, ఈ రీజియన్ అద్భు త ప్రదేశమని పేర్కొన్నారు. ట్రైబల్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ అథారిటీ కౌన్సిల్ ప్రకారం గిరిజ నాభివృద్ధి కోసం కోసం శాశ్వతంగా ఫండ్ క్రియే ట్ చేసిందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

అనకాపల్లి లోని తంతడి, సీతాపాలెం బీచ్ ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్ టూరిజంలో ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నాం: అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్,అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ వైజాగ్, అరకు పర్యాట కుల గమ్యస్థానాలన్నారు. అనకాపల్లి ఇండస్ట్రియల్ డిస్ట్రిక్ అన్నారు. బీచ్ తో పాటు పలు గిరిజన ప్రాంతాలు ఉన్న అనకాపల్లిలో పర్యట కాన్ని వృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి తంతడి, సీతాపాలెంలో బీచ్ ఫ్రంట్ టూరిజాన్ని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. స్థానికంగా 80 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ పర్యాటకులకు అవసరమైన రిసార్ట్స్ లు, మౌలిక వసతులు లేవన్నారు. ఇన్వెస్టర్లు ఈ ప్రాంతంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. ఇన్వెస్టర్లకు నిత్యం అందుబాటులో ఉండి అనుమతుల జారీలో సాయపడతామన్నారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులతో రావాలని ఆహ్వానించారు.

టూరిజం పాలసీ -2025-29 పై ఇన్వెస్టర్లకు ప్రజెంటేషన్ ఇచ్చిన టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట,టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట మాట్లా డుతూ ఇటీవలే తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో ఫ్లెమింగో ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా టూరిజం పాలసీ -2025-29 పై ఇన్వెస్టర్లకు ప్రజెంటేషన్ ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. టెంపుల్ టూరిజమే కాకుండా విభిన్న టూరిజం ప్రక్రియల ను ప్రవేశపెట్టబోతున్నామన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న టూరిజం సర్క్యూట్ లపై వివరించారు.




# సీతమ్మధార ఎమ్మార్వో,ఆర్.ఐ. పై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వం మారినా అధికారులు తప్పుడు పనులు మానలేదు
- ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వడంలో వీరు పాత్ర ఉంది
- విచారణ చేయకుండా ఎలా మంజూరు చేస్తారు
- జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఫిర్యాదు



**విశాఖపట్నం పెన్ పవర్,** ప్రభుత్వం మారినా అధికారులు తప్పుడు పనులు చేయటం మానలేదు, సీత మ్మధార తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్ర మాలకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకో వాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ డిమాండ్ చేస్తున్నారు. ఇదే అంశమై ఆయన సోమవారం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా రామ్ మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లా రణస్థ లం మండలం వరిసాం గ్రామంలో 6 ఎకరాల 23 సెంట్లు భూమిని కాజేసేందుకు జరిగిన కుట్రలో.. సీతమ్మధార తహసిల్దార్ పాత్ర ఉందని ఆరోపిం చారు. ఈ ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ (ఎఫ్. ఎం.సి ) అప్లికేషన్ మరియు ఎఫ్డిబిట్ పై సతీ సావిత్రి సంతకం చేసినట్టుగా రామనేని వసంత లక్ష్మి దొంగ సంతకం (ఫోర్జరీ) చేసారన్నారు. ఇదే విషయమై తను సంతకం చేయలేదని, ఇందుకు కారకులైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని సతీ సావిత్రి డిసెంబర్ 19న సీతమ్మ ధార ఎమ్మార్వో కు, డిసెంబర్ 23న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారన్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాల్సిందిగా భీమిలి ఆర్డీవోకు కలెక్టర్ ఆదేశించారన్నారు. అయితే భీమిలి ఆర్డిఓ అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ్ ఆర్డిఓ సుధా సాగర్ విచారణ ప్రారంభిం చారన్నారు. మొత్తం అంశాన్ని పరిశీలించేందుకు మూడు, నాలుగు వారాల వ్యవధి పడుతుందని సుధా సాగర్ ఒక నివేదిక తయారు చేసి డిసెం బర్ 28న కలెక్టర్ కు పంపించారు. ఈ క్రమంలో నే జనవరి 6న సీతమ్మధార తహసిల్దార్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒక తప్పుడు నివేదికను తయారు చేసి ఆర్డీవోకు అందజేశారు అన్నారు. అదే నివేదికను ఆర్డీవో.ఎఫ్.ఎం.సీ ను రద్దు చే యమని జిల్లా కలెక్టర్ కు జనవరి 23న సిఫార్సు చేశారు. అయితే తమకు కావలసింది ఎఫ్.ఎం. సి రద్దు మాత్రమే కాదని.ఫోర్జరీ సంతకాలు చే సేందుకు కుట్ర పన్నిన అందరి వ్యక్తుల పై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జనవరి 27 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# రాత్రి వేళల్లో ఇంటి దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్





చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న పెందుర్తి పోలీసులు

**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 27 :** రాత్రి వేళల్లో ఇంటి దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను పెందుర్తి క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని, రిమాండ్ కి తరలించామని తెలిపారు. పెందుర్తి పోలీస్ స్టేషన్లో విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రాత బాగ్చి మరియు క్రైమ్ డిసిపి కె లతా మాధురి, ఏడిసి పి మోహన్ రావు ఆదేశాల మేరకు క్రైమే ఏసిపి డి లక్ష్మణరావు పర్యవేక్షణలో వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ సూరిబాబు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మణరావు మాట్లాడుతూ పెందుర్తి, పాపయ్య రాజుపాలెం, భవానినగర్లో ప్రక్క ప్రక్క ఇళ్ళల్లో రాత్రిపూట ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు తాళాలు పగల గొట్టి లోనికి ప్రవేశించి, బీరువా తాళాలు పగలగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి సామాన్లు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారని, సిఆర్.నెం. 324, 325 /2024, జె/ఎస్ 331 (4), 305 బిఎన్ఎస్ 2 3 తెలిపారు. అలాగే న్యూకాలనీలో ఉన్న తన పాత ఇంటి నుంచి తన బండి మీద బయలుదేరి పురుషోత్తపురం వస్తూ అక్కడ నుంచి చిన్న సంచిలో నగదు రూ.2 లక్షల, 80వేలు మరియు వాళ్ళ పాప యొక్క సర్టిఫికెట్స్ మరియు వాళ్ళ వర్క్ షాపుకి చెందిన పాస్ బుక్స్ ను, అందులో పెట్టుకొని బండికి వెనుక తగిలించు కొని వస్తూ మార్గ మధ్యలో కృష్ణరాయపురం న్యూ రాం సాయి హొటల్ దగ్గరికి వచ్చే సరికి నాకు ఫోన్ రావడంతో బండి ఆపి ఫోన్ మాట్లాడినాను. ఆ సమయములో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తను బండి ఆపి ఫోన్ మాట్లాడిన సమయంలో దొంగలించి ఉంటారని అనుమానంగా ఉందని ఫిర్యాదు చేశారు. పై పిర్యాదును సిఆర్.నెం.12 /2025 యు/ఎస్ 303 (2) బి.ఎన్.ఎస్ గా నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 3, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులతో సంబంధం ఉన్న ముద్దాయిల్లో ఏ వన్ పరారీలో ఉండగా మిగిలిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ముద్దాయిల నుంచి 182 గ్రాముల బంగారం మరియు రూ.2 లక్షల 70 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

**ముద్దాయిలు గురించి సమాచారం:**

ముద్దాయిలు ఇద్దరు గుంటూరు ఏరియాలో ఉంటున్నారు. ముద్దాయిలందరూ విజయవాడ నుంచి కార్ లో రాత్రి సమయములో పెందుర్తి, సుజాతనగర్, పాపయ్యరాజుపాలెం ఏరియాలో మరియు గోపాలపట్నం, సింహాచలం ఏరియాలలో తిరిగుతూ వారితో పాటుగా తీసుకొని వచ్చిన చిన్న ఇనుప రాడ్తో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను గమనించి తాళాలు పగల గొట్టి, లోనికి ప్రవేశించి, బీరువా తాళాలు పగలగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి సామాన్లు దొంగతనం చేసినారు.

ఈ సందర్భంగా విశాఖ ప్రజలకు పోలీసు వారు విజ్ఞప్తి: మీరు మీ ఇళ్ళకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, డివిఆర్ బాక్స్ లను గోప్యముగా ఎవరికీ కనిపించని విధంగా అమర్చుకోవాలి. మీ ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ పెట్టుకోవాలని, అలానే మీరు ఎక్కడికైనా వెళితే ఇంటిలో విలువైన బంగారు, వెండి, నగదు ఉంచకూడదని, దూర ప్రయాణాలు వెళ్ళేటప్పుడు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని పోలీసువారి విజ్ఞప్తి. లేనిచో ఇలాంటి ఇంటి దొంగతనాలు జరిగి విలువైన వస్తువులు పోయే అవకాశం. వుంటుంది కావున తమ తమ వస్తువులను జాగ్రత్త వహించవలసినదిగా కోరు

**పై కేసులలో ఉత్తమ ప్రతిభ కనపరచిన సిబ్బంది:**

వెస్ట్ సబ్-డివిజన్ క్రైమ్, ఎన్.శ్రీనివాసరావు, పెందుర్తి పిఎస్ డి.ఎస్.ఐ డి.సూరి బాబు, కెవిఎస్ఎన్ మూర్తి, జి నాగరాజు, జీవివి కిషోర్, గోపాల్ పట్నం పిఎస్, పి పైడ్రాజు, ఎయిర్పోర్ట్ పిఎస్, ఎన్ భవాని, టి శివప్రసాద్, బి దేవుడు నాయుడు, ఎల్ తాతారావు, ఆర్ వెంకటేష్ ను ప్రశంసించారు.



## శ్రీ స్వామివారిని దర్శించుకున్న చోడవరం ఎమ్మెల్యే



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 27 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారిని చోడవరం శాసనసభ సభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు దర్శించుకున్నారు. వారికి ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వాహణాధికారి వి రాంబాబు మరియు ఆలయ పర్యవేక్షకులు త్రిమూర్తులు, ఆలయ స్థానాచార్యులు టి రాజగోపాల్ వారికి దర్శనం కల్పించి, స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 27 :** జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. అనకాపల్లి, జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 32 ఫిర్యాదుల్లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

# నందవరపు సోములుకు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ పురస్కారం







**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 27 :** తెలుగువారు గర్వించదగిన మహానటుడు తెలుగువారి కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన తెలుగు మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు. తెలుగు సినీ దర్శకుడుగా, నటుడిగా, పేదల పాలిటి పెన్నిధిగా, ప్రపంచ ప్రఖ్యాతిగాంచి తెలుగుతనాన్ని భారతదేశానికే వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకలు దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ మరియు విశాఖరత్న కళాపరిషత్ వారు విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన 40 ఏండ్లుగా ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో వివిధ పదవులు నిర్వహిస్తూ ఎన్టీఆర్ సిద్ధాంతాలు, పార్టీ సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందించుటలో ఎంతో కృషిచేసి ఎన్టీఆర్ చే అభినందనలు అందుకున్న విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములకు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ పురస్కారం నగర ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. గ్రేటర్ విశాఖ 92వ వార్డు, పద్మనాభ నగర్ గ్రామమునకు చెందిన నందవరపు సోములు విద్యార్థి దశ నుండి సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి ఆయన సారథ్యంలో ఎన్నో యువజన సంఘాలు, మహిళా సేవా సంఘాలు ఆయన వెంట మొక్కలు నాటే కార్యక్రమం, మొక్కల పంపిణీ కార్యక్రమం, జల సంరక్షణకై కృషి చేయడం, ఇంకుడు గుంతల నిర్మాణం, ఎయిడ్స్ వ్యాధి నివారణ ఉద్యమం, అక్షరజ్యోతి, పర్యావరణ పరిరక్షణ పలు కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ అన్నారు. విశాఖ రత్నం పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పిఏ భాస్కర రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ పురస్కారం తమ సంస్థ ద్వారా ఆయనకు అందించడం గర్వంగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తో నాకు అనుబంధం ఉందని, ఆయన చేతుల మీదుగా బహుమతి పొందిన భాగ్యం కలిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ అలాంటి మహాపురుషుని పేరుతో సత్కారం పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అలాగే పురస్కారాని అందజేసిన ఈ సంస్థకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి, విశాఖ ప్రభుత్వ ఐటిఐ మాజీ ప్రిన్సిపల్ పి జాకబ్ రాజ్ , శంఖారావం కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు బొమ్మిడి సత్యనారాయణ, మల్లిక మాధుర్య సంస్థ అధినేత శ్రీమతి మల్లికా చౌదరి మొదలగువారు అతిథులుగా పాల్గొన్నారు. సోములు పురస్కారం అందుకున్న సందర్భంగా గోపాలపట్నం కళాసేవ పీఠం అధ్యక్షులు గోరపల్లి బంగార్రాజు, గౌరవధ్యక్షులు చందు సుబ్బారావు, గౌరవ సలహాదారులు తాండ్రంగి రామారావు, మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు, ప్రధాన కార్యదర్శి కొంతం నూకరాజేశ్వరరావు, విశ్వేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## బంగారుమెట్ట ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు

- విద్యార్థినులకు నాణ్యమైన విద్యా అందించాలి.
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 27.** మండలంలో గల బంగారుమెట్ట గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థినిలకు మంచి నాణ్యమైన విద్య అందించలని, ఆ విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. స్వయంగా పాఠశాల విద్యార్థులతో పాఠశాలలో గల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ అవతారం ఎత్తి ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టులపై పలు ప్రశ్నలు వేయడంతో సరైన సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ అమలు, ఆహార నాణ్యతను పరిశీలించి నాణ్యమైన ఆహారం అందించాలని ప్రధాన ఉపాధ్యాయునికి, హాస్టల్ వార్డెన్ ను సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న పెన్ పవర్ రిపోర్టర్ ను పరామర్శించిన జనసేన నాయకులు



ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెన్ పవర్ విలేఖరి, అల్లూరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ వంపూరి గంగులయ్య పెన్ పవర్ విలేఖరి ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతనికి పార్టీ తరపున సహాయం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఇంచార్జ్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ సోషల్ మీడియా కన్వీనర్ కొయ్యం ఇమ్మానియేల్( సిద్దు ), పొటుకూరి జయరాజులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేఖరి చంటిబాబుకు జనసేన పార్టీ నాయకుల తరపున ఆర్థిక సహాయం అందించారు.ఐటి ఇంచార్జ్ సాలేబు అశోక్, ఇతర జనసేన పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందించినట్లు ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తెలిపారు.పెన్ పవర్ విలేఖరి చంటిబాబుకు అన్ని విధాల తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన త్వరగా కోలుకొని మళ్లీ రిపోర్టింగ్ ఫీల్డ్ లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తనకు ఆర్థిక సహాయం అందించినందుకు జనసేన పార్టీ నాయకులకు, పాడేరు ఇన్చార్జ్ కు పెన్ పవర్ విలేఖరి దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

# పర్యాటక అభివృద్ధికి కొన్ని సడలింపులు అవసరం







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 27:** రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు

రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో టూరిజంను అనుకున్న స్థాయిలో డెవలప్ చేయకపోవడం విచారకరమన్నారు. పర్యాటక అభివృద్ధికి కొన్ని సడలింపులు అవసరమన్నారు. పర్యాటకులు కేవలం టీ, కాఫీలు తాగేందుకు రారు కదా అని పేర్కొన్నారు. వినోదరంగంలో ఉన్న నిబంధనలు తొలగించేందుకు ప్రయత్నించాలని, వనరులు సరిగా వాడుకుంటే పర్యాటకంగా ఏపీకి మంచిపేరు వస్తుందని సూచించారు. పర్యాటకశాఖలో పెట్టుబడులు పెట్టేవారికి ఆటంకాలు లేకుండా చూడాలని తెలిపారు . పర్యాటక అభివృద్ధికి ఉన్న వనరులన్నీ వాడుకునేలా చూడాలి అని ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఏపీ టూరిజంకు అజయ్ జైన్ రూపంలో మంచి సెక్రటరీ వచ్చారని భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో విశాఖపట్టణం చాలా కీలకమైన ప్రదేశం అన్నారు. ఇక్కడ అనేక సైట్ సీయింట్ స్పాట్లున్నాయన్నారు. గోవాకన్నా విశాఖనే బెటర్ అని తాము భావిస్తున్నామన్నారు. నర్సీపట్నం సమీపంలో లమ్మసింగికి వేలాదిగా పర్యాటకులు వస్తున్నారని, కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయం అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన గెస్ట్ హౌస్ 6 ఏళ్లు అయినా పూర్తి చేయలేదన్నారు. బాత్ రూమ్స్, టాయిలెట్స్, కనీసం వసతి సౌకర్యాలు, రెస్టారెంట్లు లేవన్నారు. లమ్మసింగి లాంటి ప్రాంతాల్లో వసతి సౌకర్యం కల్పించాలని మంత్రి దుర్గేష్ ను కోరారు. పాడేరు అమ్మవారి దేవాలయాన్ని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పార్కును, పురాతన బొజ్జన్నకొండను మరింత వృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్మనీ మాదిరిగా విశాఖలోని ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు చిన్న చిన్న హట్స్ వేయాలని కోరారు. 1(17) చట్ట ప్రకారం ట్రైబల్ ఏరియాలో ఇన్వెస్ట్ మెంట్స్ ట్రైబల్సే చేయాలి... కానీ అంత ఇన్వెస్ట్ మెంట్ ట్రైబల్స్ చేయగలరా అని ప్రశ్నించారు. సడలింపులు ఇస్తే ఇన్వెస్టర్లు ముందుకు వస్తారన్నారు. యాక్ట్ లో మార్పులు తీసుకురావాల్సి వస్తే అధికారులు సంబంధిత చట్టంపై అధ్యయనం చేయాలన్నారు. యారాడ సమీపంలో అద్భుతమైన బీచ్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడ రిసార్ట్స్ లు కట్టాలని తెలిపారు. ఇన్వెస్టర్లకు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్లు, ఏపీటీడీసీ అధికారులను ఆదేశించారు. విశాఖ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. స్థానికంగా టెంపుల్ టూరిజాన్ని డెవలప్ చేయాలన్నారు. మంత్రి కందుల దుర్గేష్ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని తపనపడుతున్నారని స్పీకర్ అయన్నపాత్రుడు తెలిపారు.

**జీడీపీతో పాటు అత్యధిక ఉద్యోగావకాశాలను కల్పించే ఏకైక రంగం పర్యాటక రంగం: పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్**

రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ లు పర్యాటక శాఖ అభివృద్ధికి తోడ్పాటునిస్తున్నారన్నారు. వారి ఆలోచనలతో ఇప్పటికే విజయవాడలో ఒక ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహించామని, ప్రస్తుతం రెండో సమ్మిట్ నేడు విశాఖలో నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్ లో ఒకే ఒక ఇజం ఉంటుంది అదే టూరిజం అన్నారు. అత్యధిక దేశాలు ఆదాయార్జన కోసం టూరిజం రంగం పైనే ఆధారపడి ఉన్నాయని వివరించారు. వియత్నాం, థాయిలాండ్, కంబోడియా, మలేషియా, ఇండోనేషియా దేశాలు అత్యధిక జీడీపీతో పాటు ఉపాధి అవకాశాలను టూరిజం రంగం ద్వారా అందిస్తున్నాయన్నారు. పర్యాటక రంగం ద్వారా రాబోయే 5 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రకృతి సహజ సౌందర్యాలను తిలకించి, ఆహ్లాదకరమైన అనుభూతిని, అనుభవాలను పర్యాటకులకు అందించే రంగం పర్యాటక రంగం అన్నారు. స్వదేశీ దర్శన్ 2 ద్వారా 15 పర్యాటక గమ్యస్థానాలను కచ్చితంగా సందర్శించాలని కేంద్రం అన్నట్లు అజయ్ జైన్ తెలిపారు. విజన్ 2047 డాక్యుమెంట్ లో సైతం పర్యాటక రంగానికి ముఖ్యమంత్రి అగ్ర ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. స్టాంప్ డ్యూటీ, టాన్స్ఫర్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయిస్తూ విడుదల చేసిన నూతన పర్యాటక పాలసీ 2025-29 అద్భుతంగా ఉందని కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా కోరుకుంటున్న పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా దక్కడం శుభపరిణామన్నారు. పరిశ్రమకు దక్కే రాయితీలన్నీ పర్యాటక రంగానికి దక్కడం గొప్ప విషయమన్నారు. టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని అజయ్ జైన్ ఇన్వెస్టర్లకు సూచించారు. ప్రభుత్వం తరపున పెట్టుబడిదారులకు సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగే కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ తమ విధానం అని సీఎం చెప్పడం పర్యాటక రంగానికి ఊతమిస్తుందన్నారు. పర్యాటక శాఖ మంత్రిగా కందుల దుర్గేష్ చురుకుగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. ఇన్వెస్టర్లకు తాము 24/7 అందుబాటులో ఉంటామని, ఏ సందేహాన్నైనా తాము నివృత్తి చేస్తామన్నారు. వారానికి 90 గంటలు కాదు రోజుకు 24 గంటలూ తాము కష్టపడతామన్నారు. ఈ సందర్భంగా రిలీజియస్ టూరిజం ను ప్రమోట్ చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. విశాలమైన సముద్రతీరం ఉన్న ఏపీలో బీచ్ టూరిజంపై దృష్టిసారిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో బీచ్ లున్నాయని, ప్రాథమిక మౌలిక వసతులు కల్పించి వాటర్ స్పోర్ట్స్ ను ప్రారంభించాల్సి ఉందని అన్నారు. మాల్దీవుల్లో ప్రతి 20 మీటర్లకు ఒక ఫైవ్ స్టార్ హోటళ్లున్నాయని, మన రాష్ట్రంలో కూడా ఆ తరహా మౌలిక వసతులు కల్పించాల్సి ఉందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో హోటళ్లు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు రావాలని కోరారు. ఈనెల 31న అరకు ఉత్సవం ఉందని, అప్పుడు స్థానికంగా ఉండే అవకాశాలను మరింత ప్రమోట్ చేస్తామన్నారు. సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరముందని తెలిపారు. విశాఖలో 10 టూరిస్ట్ ప్రాంతాలను కలిపి టూరిజం ప్యాకేజీ ఏర్పాటు చేసి అందులో గైడ్ ను పెట్టి పర్యాటకులకు అవగాహన కల్పిస్తే బాగుంటుందని మంత్రి దుర్గేష్ అన్నట్లు అజయ్ జైన్ వెల్లడించారు. బ్రాండ్ ఏపీని ప్రమోట్ చేద్దామని పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న ఇన్వెస్టర్లకు ఈ సందర్భంగా అజయ్ జైన్ ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడి పెట్టేవారికి అవసరమైన అవగాహన కల్పించి, అనుమతులు ఇచ్చేందుకు పర్యాటక శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని వెల్లడించారు. భవిష్యత్ లో విశాఖపట్టణం అంతర్జాతీయ నగర జాబితాలో చేరుతుందని అజయ్ జైన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి.. ఎలాంటి ఆందోళన అక్కర్లేదు.. ప్రభుత్వ తరపున సహకారం అందిస్తాం: ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ**

ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పర్యాటక రంగం అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం సీఎం తపన పడుతున్నారన్నారు. నూతన టూరిజం పాలసీ తెచ్చి దేశంలోనే పర్యాటక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. శ్రీకాకుళం నుండి తడ వరకు అద్భుతమైన సముద్రతీరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గండికోట, అఖండ గోదావరి ప్రాజెక్టులు చేపడుతున్నామన్నారు. ఎన్ని ఆర్థిక కష్టాలున్నా సీఎం విజన్, ఆలోచనతో పర్యాటకాభివృద్ధి జరుగుతుందన్నారు. ఏపీలో వనరులు పెంచి పర్యాటకాన్ని వృద్ధి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకున్నామన్నారు. టూరిజం కార్పొరేషన్, శాఖ విషయంలో మంత్రి కందుల దుర్గేష్ సహకారం మరవలేనిదన్నారు. టూరిజం ఎండీగా ఆమ్రపాలి రావడం, ఆమె పనితీరు అద్భుతం అని కొనియాడారు. సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ రావడం శుభపరిణామమన్నారు. ఏపీటీడీసీపై కొన్ని విమర్శలు వచ్చినప్పటికీ దాన్ని సవాల్ గా తీసుకొని, తప్పులు సరిదిద్దుకొని ముందుకెళ్లాలని ఉద్యోగులకు సూచించారు. ఏపీటీడీసీకి కేటాయించే టీటీడీ దర్శనాల టికెట్లు రద్దు చేయడం వల్ల ఆదాయం కోల్పోయిందన్నారు. ఏపీటీడీసీకి సంబంధించి విమర్శ కథనాలు రాసే ముందు శాఖను స్పష్టమైన వివరణ అడిగితే వాస్తవాలు తెలిసే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా మీడియాను కోరారు. టూరిజం శాఖ లోపాలను ఎత్తి చూపుతూనే ప్రమోట్ చేయాల్సిన అవకాశం మీడియాపై ఉందని తెలిపారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ఎటువంటి ఇబ్బందులు ప్రభుత్వం తరపున తప్పనిసరి సహకారం ఉంటుందన్నారు.

**పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు విశాఖపట్టణంలో విస్తృత అవకాశాలు: విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాద్**

విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ హరీంద్రప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఇన్వెస్టర్లతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జీడీపీలో రాష్ట్రంలోనే విశాఖపట్టణం నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. విశాఖ సిటీలో 50 కి పైగా మెగా, 1200కి పైగా మధ్యతరహా, చిన్న పరిశ్రమలున్నాయన్నారు. విశాఖపట్టణంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు విస్తృతమైన అవకాశాలున్నాయన్నారు. ఆకాశమే హద్దుగా వనరులు, అవకాశాలు ఉన్నాయన్నారు. విశాఖలో అవసరమైన మానవవనరులు, జాతీయ, రాష్ట్రీయ విద్యా సంస్థలున్నాయన్నారు. యారాడ, భీమిలీ, సాగర్ నగర్ బీచ్ లను వృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులతో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు వచ్చేందుకు అవసరమైన కనెక్టివిటీ ఉన్న నగరం విశాఖ అని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి భోగాపురం ఎయిర్ పోర్ట్ పూర్తవుతుందని తద్వారా విదేశాలకు కనెక్టివీటి పెరిగి అంతర్జాతీయ పర్యాటకులు వచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. వీఎంఆర్డీఏ పనితీరుతో ట్రాఫిక్ రహిత, కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నామన్నారు. వరల్డ్ క్లాస్ హాస్పిటల్స్, స్కూళ్లు, హోటళ్లు, రోడ్లు, హిల్స్, పార్క్ లు ఉన్నాయన్నారు. పరిశుభ్రమైన నగరంగా, పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్ గా విశాఖకు పేరుందన్నారు. న్యూ టూరిజం డెస్టినేషన్ సిటీగా విశాఖ ఉందన్నారు. హెల్త్ టూరిజంకు విశాఖ చిరునామాగా మారిందన్నారు. పెమా వెల్ నెస్ సెంటర్ కు విశాఖ, వెల్ నెస్ టూరిజానికి పాడేరు, అరకులున్నాయన్నారు. విశాఖలో బుద్దిస్ట్ టూరిజానికి ప్రతీకగా నిలిచే తొట్లకొండ, బొజ్జనకొండ, పావురాల కొండ, బావి కొండ తదితర ప్రదేశాలున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో సింహాచలం, శ్రీకూర్మం, అరసవిల్లి లాంటి ప్రఖ్యాత ప్రదేశాలున్నాయని తెలిపారు. ప్రసాద్ స్కీం ద్వారా సింహాచలంను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విజయవాడలో ఇప్పటికే సీప్లేన్ ట్రయల్ రన్ విజయవంతం అయిందని తెలిపారు. అరకులో త్వరలోనే సీప్లేన్ ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగపడేలా బయోడైవర్సిటీ, జూ పార్క్ , కంబాలకొండ నేషనల్ పార్క్, మారిటైం, సబ్ మెరైన్, హెలికాప్టర్ మ్యూజియం తదితర ప్రాంతాలను కలిపేలా ఎడ్యుకేషన్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. తద్వారా లోకల్ టూర్ ఆపరేటర్లకు ఉపాధి కల్గుతుందన్నారు. హిస్టారికల్ టూరిజం, క్యారవాన్ టూరిజం అంశాలను ప్రస్తావించారు.

**భవిష్యత్ అంతా పర్యాటకానిదే: అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అల్లూరి జిల్లా రెండవ అతిపెద్దదని, 73 శాతం అటవీ, పచ్చని ప్రకృతిలో అలారారే ఈ జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయి. అరకు మొదలుకొని లమ్మసింగి, మారేడుమిల్లి వరకు పదుల సంఖ్యలో అద్భుతమైన సహజ ప్రకృతి సౌందర్య ప్రదేశాలున్నాయన్నారు. వాటన్నింటిని సర్క్యూట్ గా చేస్తే పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ఇంటర్నేషనల్ టూరిస్ట్ కు గేట్ వేగా విశాఖ ఉంటుందన్నారు. సోషల్ మీడియా వేదికగా పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పిస్తాం..గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నెలవైన అల్లూరి జిల్లాలో రిలీజియస్, వెల్ నెస్ టూరిజంను వృద్ధి చేయవచ్చన్నారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. థింసా నృత్యం, ఆర్గానిక్ ప్లాంటేషన్లు, అరకు కాఫీ తదితర ప్రత్యేకతలు ఇక్కడి ప్రాంతం సొంతం అన్నారు. పర్యాటక రంగానికి మంచి భవిష్యత్ ఉందన్నారు. మేఘాలయ, మిజోరాంలా అరకును సదరన్ రీజినల్ కల్చర్ హబ్ గా చేస్తే బాగుంటుందన్నారు. అరకు చలి ఉత్సవ్ లో ఈ ప్రాంతంలోని కల్చర్ ను, పర్యాటకంగా అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరిస్తామన్నారు. ఇన్వెస్టర్లు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఇది మంచి సమయమని, ఈ రీజియన్ అద్భుత ప్రదేశమని పేర్కొన్నారు. ట్రైబల్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ అథారిటీ కౌన్సిల్ ప్రకారం గిరిజనాభివృద్ధి కోసం కోసం శాశ్వతంగా ఫండ్ క్రియేట్ చేసిందన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.

**అనకాపల్లి లోని తంతడి, సీతాపాలెం బీచ్ ప్రాంతాల్లో బీచ్ ఫ్రంట్ టూరిజంలో ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నాం: అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్**

అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాట్లాడుతూ వైజాగ్, అరకు పర్యాటకుల గమ్యస్థానాలన్నారు. అనకాపల్లి ఇండస్ట్రియల్ డిస్ట్రిక్ అన్నారు. బీచ్ తో పాటు పలు గిరిజన ప్రాంతాలు ఉన్న అనకాపల్లిలో పర్యటకాన్ని వృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి తంతడి, సీతాపాలెంలో బీచ్ ఫ్రంట్ టూరిజాన్ని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది.. స్థానికంగా 80 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ పర్యాటకులకు అవసరమైన రిసార్ట్స్ లు, మౌలిక వసతులు లేవన్నారు. ఇన్వెస్టర్లు ఈ ప్రాంతంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. ఇన్వెస్టర్లకు నిత్యం అందుబాటులో ఉండి అనుమతుల జారీలో సాయపడతామన్నారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులతో రావాలని ఆహ్వానించారు.

**టూరిజం పాలసీ -2025-29 పై ఇన్వెస్టర్లకు ప్రజెంటేషన్ ఇచ్చిన టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట**

టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ ఇటీవలే తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా టూరిజం పాలసీ -2025-29 పై ఇన్వెస్టర్లకు ప్రజెంటేషన్ ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. టెంపుల్ టూరిజమే కాకుండా విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెట్టబోతున్నామన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న టూరిజం సర్క్యూట్ లపై వివరించారు.







## అదృశ్యమైన బాలికను కొద్ది గంటల్లోనే

- కనుగొని బంధువులకు అప్పగించిన పోలీసులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకల్ జిందల్





**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 27** :కొత్తవలస మండలం మంగళపాలెంకు చెందిన బాలిక అదృశ్యం కేసును కొత్తవలస పోలీసులు కొద్ది గంటల్లోనే ఛేదించి, ట్రేస్ చేసిన బాలికను బంధువులకు అప్పగించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 27న తెలిపారు. వివరా ల్లోకి వెళ్ళితే.. కొత్తవలస మండలం మంగళపా లెం గ్రామానికి చెందిన వెలమ చరిష్మా (11 సం.లు) లక్కవరపు కోట ఎ.పి.మోడల్ స్కూలు లో 5వ తరగతి చదువుతున్నారు. జనవరి 26న స్కూలులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గాను వెళ్ళి, వేడుకల అనంతరం తన స్నేహితురాలితో కలిసి జమ్మా దేవీపేటలోని వారింటికి ఇంటికి వెళ్ళారు. సా యంత్రం వారింటి నుండి ఆర్టీసి బస్సులో బయ ఉదేరి మంగళపాలెం బస్టాప్ వద్దకు వచ్చి, ఒక మెడికల్ షాపు వద్ద నుండి తన తండ్రితో ఫోను లో మాట్లాడి, స్కూలు నుండి వచ్చేసినట్లుగా తెలపగా, అందుకు తండ్రి ఆమెను ఇంటికి వెళ్ళి మని చెప్పారు. అయినప్పటికీ, ఆమె సాయం త్రం వరకు ఇంటికి చేరక పోవడంతో ఆందోళన చెంది, కొత్తవలస పోలీసులకు ఫిర్యాదు చెయ్య గా, పోలీసులు తక్షణమే స్పందించి, కేసు నమో దు చేసి, దర్యాప్తు ప్రారంభించారన్నారు.కొత్త వలస సిఐ షణ్ముఖరావు తప్పిపోయిన బాలిక ఫోటోలను విశాఖపట్నం సిటీ పోలీసులకు పం పి, బాలికను వెతికే ఏర్పాట్లు చేసారు. అదే విధంగా ఎస్ఐ సుదర్శనరావుతో ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి, బాలికను కనుగొ నేందుకు చర్యలు చేపట్టారు. ఎస్ఐ సుదర్శనరా వు అదృశ్యమైన బాలిక స్నేహితులు, మెడికల్ షాపు, తోపుడు బండ్ల వ్యాపారులను, స్థానికు లను విచారణ చేసి, అదృశ్యమైన బాలికకు సంబంధించిన కొంత సమాచారం రాబట్టారు. అనంతరం, సిసి కెమెరాల ఫుటేజులను పరిశీ లించి, బాలికను ట్రాక్ చేసి, పెందుర్తి వైపు వెళ్ళి నట్లుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు పెందుర్తి మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో బాలిక గురించి విచారణ చేపట్టి, చివరకు పెందుర్తి బస్టాప్ వద్ద చరిష్మా (11సం. లు)ను గుర్తించి, కొత్తవలస తీసుకొని వచ్చి, ఆమె బంధువులకు అప్పగించడంతో కథ సుఖాంతం అయ్యిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.బాలికను ట్రేస్ చేసేందుకు చర్యలు చేపట్టి, అదృశ్యమైన కొద్ది గంటల్లోనే బాలికను ట్రేస్ చేసి, బంధువులకు అప్పగిం చుటలో సమర్ధవంతంగా వ్యవహరించిన కొత్తవలస సిఐ షణ్ముఖరావు,ఎస్.ఐ సుదర్శన రావు, మంగళపాలెం ఎం.ఎస్.పి.గోకాడ లక్ష్మి, హెచ్.సి.మురళి, కానిస్టేబుల్ దేముడు మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

## దువ్వరపు రామారావుకి జన్మదిన శుభాకాంక్షలు..

తెలిపిన విశాఖజిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు






**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 27** : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు పెద్దలు దువ్వరపు రామారావుకి విశాఖ జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరు జిల్లా వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర మంత్రులు మరియు శాసనమండలి సభ్యులు, శాసనసభ్యుల మధ్య ఈరోజు గుంటూరు వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఘనంగా పెద్దలు ఆంధ్రప్రదేశ్ శాసన మండల సభ్యులు దువ్వరపు రామారావు పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది. వారి ఇంటి వద్ద మొన్న జరిగిన కార్యక్రమంలో బీసీ నాయకులు విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు మరియు విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరవ పైడిరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, మహిళాలు అత్యధికంగా పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా







- పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా
- ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు
- స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు
- వైసీపీపై ఆ పార్టీ నాయకులకు నమ్మకం లేదులి
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదులి
- 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యో గాలు
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం
- సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో ఆలస్యమైనా నిజం గెలుస్తుంది
- విశాఖలో విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 27. :** యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కు మంత్రి హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవ డంతో విచారణ ఫిబ్రవరి 28 కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 2019లో బ్లూమీడియా పత్రిక సాక్షిలో నాపై అసత్య కథనాలతో వార్త ప్రచురించారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టారని దుష్ప్రచారం చేశారు. నేను లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఆధారాలు లేకుండా వార్త ప్రచురిం చారని, నా పరువుకు భంగం కలిగిందని, క్షమాపణలు చెప్పాలని, పత్రికలో వివరణ ఇవ్వాలని నేను డిమాండ్ చేశాను. ద వీక్ పత్రిక క్షమాపణ చెబుతూ రీజాయిండర్ కూడా ఇచ్చారు. సాక్షి పత్రిక మాత్రం పదేపదే అబద్దాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్ళుగా న్యాయ పోరాటం చేస్తున్నాను. ఎన్నిసార్లైనా నేను కోర్టుకు వస్తా. మంత్రి హోదాలో వచ్చిన నేను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, నా సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నాను. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వం నుంచి తీసుకోవడం లేదు. ప్రభుత్వంపై ఆధారపడకూడదని నా తల్లి నేర్పించారు. ఈ కేసును లాజికల్ ఎండ్ కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను.యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా,నేను స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశా. వై స్టాన్ ఫోర్ట్ ఎంబీయే అనే ప్రశ్న ఉంటుంది. ప్రైవేటు రంగం నుంచి ఏదో ఒక సమయంలో రాజకీయాల్లోకి వస్తాను, అందుకే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే ప్రిఫర్ చేస్తున్నాని చెప్పాను. తర్వాత నాకు అర్థం అయింది ఏం టంటే స్టాన్ ఫోర్డ్ ఎంబీయే బిజినెస్ కు మంచిద ని, పాదయాత్ర రాజకీయం కోసం. రాజకీయాల్లో ఎంబీయే పాదయాత్ర. ప్రజలకు దగ్గరంగా ఉం టాం. ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తు న్నాం. యువగళం పాదయాత్రలో ఒక్కో హామీని నిలబెట్టుకుంటున్నాం. ఇచ్చిన ప్రతిహామీ నిల బెట్టుకుంటాం. యువగళం పాదయాత్ర తర్వాత నిరంతరం ప్రజల్లో ఉండాలనేది నా కోరిక. అం దుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా. వారి సమస్య లు పరిష్కరిస్తున్నాం.చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు,తల్లి, చెల్లిపైనే జగన్ రెడ్డికి నమ్మకం లేదు. ఇక పార్టీలో ఉన్న నాయకులకు ఏం నమ్మకం ఉంటుంది? డబ్బుల కోసం పార్టీనే అమ్మేస్తారు. అది నిజం అవుతోం ది. వైసీపీలో ఒక్కొక్కరు రాజీనామా చేస్తున్నా రు. చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారుల ను వదిలిపెట్టేదిలేదు. దర్యాప్తు జరుగుతోంది. జరగనివ్వండి, త్వరలోనే అన్ని బయటకు వస్తా యని భావిస్తున్నా. కాకినాడ పోర్టును అడ్డగోలు గా, తుపాకీ పెట్టి లాక్కున్నారు. రూపాయిని ఆరుపైసలు పెట్టి విజయసాయిరెడ్డి కొట్టేశారు. కేసు పెట్టడం జరిగింది. ఈడీ కూడా విచారిస్తోం ది. విశాఖలో భూకబ్జాలపైనా చర్యలు తీసుకుం టాం. గత ప్రభుత్వ అక్రమాలపై ఒకేసారి దర్యా ప్తు చేస్తే లా అండ్ ఆర్డర్ కు ఇక పోలీసులు ఉండరు. గాలి కూడా అమ్మేశారు. విచారణ పకడ్బందీగా చేయాల్సి ఉంది. ఒక్కొక్కటిగా చేస్తున్నాం. ఇది కక్షసాధింపు కాదు.ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు అమర్ నాథ్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి? ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది. 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. బాబు 1997 నుంచి దావోస్ కు వెళ్తున్నారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలైర్ మిట్టల్ తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు. డైరెక్ట్ గా వర్క్ లోకి వెళ్దామని వారు చెప్పారు.దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారిని అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచే స్తాం. ఇవన్నీ వైసీపీ హయాంలోనే వస్తే ఎందుకు శంకుస్థాపనలు చేయలేదు? వైఎస్ వల్లే కియా మోటార్స్ వచ్చిందని వైసీపీ నేతలు దుష్ప్రచా రం చేశారు. టీసీఎస్ క్రెడిట్ తీసుకునేందుకు కూడా ప్రయత్నించారు. నేను వెళ్లి మాట్లాడి టీసీఎస్ తీసుకువచ్చా.స్థిరమైన ప్రభుత్వం వల్లే పెట్టుబడులు వస్తాయి,మహారాష్ట్రలో స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్ల వారికి పెట్టుబడులు వస్తున్నాయి. స్థిరమైన ప్రభుత్వం వల్ల పారిశ్రామి కవేత్తల్లో ఆత్మవిశ్వాసం నెలకొంటుంది. గతంలో దావోస్ లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రా మికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారని, టీడీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడమే కారణమని సదరు వ్యక్తి చెప్పారు. అది వరల్డ్ రినోంట్ కంపెనీ. కనీసం వారి సమస్యలు పరిష్క రించేందుకు కూడా జగన్ రెడ్డి కాని, పరిశ్రమల మంత్రి కానీ కలవలేదు. నేను మంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారి ఐటీ కంపెనీలతో సమావేశం పెట్టాను. ప్రజలు కూడా ఆలోచించా లి. గుజరాత్ లో ఐదుసార్లు ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల, మహారాష్ట్రలో కూడా అదే ప్రభుత్వం రావడం వల్ల పెట్టుబడులు పెట్టేందు కు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. 2014 నుంచి 2019వరకు స్పీడ్ గా వెళ్లాం. త ర్వాత బ్రేక్ పడింది. పీపీయేలను రద్దు చేశారు. ఒక రాజధాని కాదు.. మూడు రాజధానులని గేమ్ ఆడారు. దీనివల్ల ఏపీ ప్రజలు నష్టపోయా రు. ప్రజలందరూ దీనిని గమనించాలి. మోడీ కానీ, సీఎం , నేను కానీ మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం గెలవాల్సిన అవసరం ఉందని చెబుతున్నాం. జగన్ రెడ్డి మళ్లీ రాదని గ్యారంటీ అడుగుతు న్నారు. అమర్ రాజా బ్యాటరీని ఎంతగా ఇబ్బం ది పెట్టారో మనం చూశాం. ఏపీలోనే హయ్యస్ట్ టాక్స్ పేయర్ అమర్ రాజా. జగన్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి వేధించారు. అమర్ రాజా బ్యాటరీ వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. వారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అలాంటి వారి ని ఇబ్బందిపెట్టారు. ఇంకెవరొస్తారు? ఆర్కే రోజా కు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు,

ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టప డాల్సి వస్తోంది. కాగ్నిజెంట్ ను వారి పెవిలియన్ కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి న్యూస్ వస్తుంది. ఆర్కే రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు. జ్యూరిచ్ లో తెలుగువారితో సమావేశమయినప్పుడు ఓ వ్యక్తి అడిగిన ప్రశ్న కు సమాధానంగా రెడ్ బుక్ గురించి మాట్లాడా ను. దావోస్ లో మాట్లాడలేదు. రెడ్ బుక్ గురించి ఎందుకు వారికంత భయం,టీసీఎస్ 90 రోజుల్లో వస్తుంది,విశాఖలో టీసీఎస్ కు కావాల్సి న మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం. సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్క రిస్తా. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. టెంపరరీగా ప్రారంభిస్తారు. బిల్డింగ్ కట్టేందుకు 2,3 ఏళు పడుతుంది. 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్సీ ఉంది. ఇప్పు డు చాలా పాజిటివ్ గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటి ని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందు లో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇన్ఫోసిస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా కృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్ లో హామీ ఇచ్చాను. గతంలో హెచ్ సీఎల్ కు కూడా ఇదే విధంగా ఇచ్చాం. ఇప్పుడు విస్తరణ దిశగా వెళ్తున్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ లకు సహకారం అందిస్తాం. పాయకరావుపేట-తుని ఎయిర్ పోర్ట్ పై కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడాల్సి ఉంది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయ వల్ల మేం మాట్లాడగలుగుతున్నాం. దేశంలో అనేక ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణ జరుగుతుంటే విశాఖ ఉక్కును కాపాడుకోగలి గాం. ప్రజలిచ్చిన తీర్పు వల్లే ఇది సాధ్యమైంది. 7 నెలల్లో స్టెబిలిటీ కోసం రూ.1600 కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.11వేల కోట్ల నిధులు తీసుకువచ్చాం. ఏపీ నుంచి రూ.2,500 కోట్లు ఇస్తున్నాం. గతంలో వాజ్ పేయి, రూ.1300 కోట్లు ఇచ్చారు. దేశం కోసం మనం తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇదంతా ఈక్విటీ రూపంలో వస్తోంది. కష్టపడి దేశానికి తిరిగి చెల్లిద్దామని కోరుతున్నాం. కేప్టివ్ మైన్స్ అర్థం లేని వాదన. కేప్టివ్ మైన్స్ లేకుండానే ఎమ్ఎన్ డీసీతో టై అప్ అయి ఆర్సెలైర్ మిట్టల్ పెట్టుబ డులు పెడుతోంది కదా. కొంతమంది సీఈవోల వల్ల ఇబ్బందులు వచ్చాయి. పకడ్బందీగా చేయాల్సిన అవసరం ఉంది. విశాఖ ఉక్కును సెట్ చేస్తాం. లాభాల్లోకి తీసుకువస్తాం. నేను హైదరాబాద్ లో ఇల్లు కట్టుకున్నప్పుడు విశాఖ స్టీల్ నే వాడా. ఇప్పుడు అమరావతిలో కూడా విశాఖ స్టీల్ నే వినియోగిస్తాం.విద్యార్థులను ఇబ్బంది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్య లు,ప్రజల కోసం 3 నెలల్లో రుషికొండ భవనాల ను ఓపెన్ చేస్తాం. విద్యాదీవెన విషయంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదు. డైరెక్టుగా కాలేజీల యాజమాన్యాలకే నిధులు చెల్లిస్తాం. కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉంది. లింకింగ్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. త్వరలోనే నిధులు విడుదల చేస్తాం. విద్యార్థులను ఇబ్బం ది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసు కుంటాం. గత ప్రభుత్వం రూ.3వేల కోట్లు బకా యిలు పెట్టింది. మేం చెల్లిస్తాం. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా,నన్ను తెలుగుదే శం పార్టీ కార్యకర్తగానే చూడండి. చంద్రబాబు గారు ఏ బాధ్యతలు ఇచ్చినా అహర్నిశలు కష్టప డి పనిచేస్తా. పార్టీని బలోపేతం చేస్తా. పార్టీకి చెడ్డపేరు మాత్రం తీసుకురాను. పాదయాత్ర చేశాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా. ఒక వ్యక్తి మూడుసార్లు కంటే ఒక పదవిలో ఉండకూడదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. నేను కూడా ఈ సారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండకూడదని భావిస్తున్నా. గ్రామ పార్టీ నుంచి పొలిట్ బ్యూరో వరకు పార్టీలో మూ మెంట్ రావాలని, దీనిపై పెద్దలు నిర్ణయిస్తారని మంత్రి లోకేష్ చెప్పారు.



# రహదారి భద్రత,హెల్మెట్ అవగాహన ర్యాలీ








## హెల్మెట్ ధారణతో ప్రాణాపాయం నుండి రక్షణ పొందండి

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 27. :**రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫి క్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో "హెల్మెట్ అవగాహన ర్యాలీ,ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కోట జంక్షన్, మూడు లాంతర్లు, గంట స్థంభం, కే.పి. టెంపుల్, చెన్నై షాపింగు మాల్, రైల్వే స్టేషను మీదుగా ఆర్టీసి కాంప్లెక్సుకు తిరిగి చేరుకున్న హెల్మెట్ అవగాహనా ర్యాలీహెల్మెట్ అవగాహన ర్యాలీలో పాల్గొని, ర్యాలీని ప్రారం భించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పోలీసు అధికారులు, ఆర్టీఎ అధికారు లు, ఎన్.సి.సి. విద్యార్థులు మరియు పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవా లని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 27న పిలుపునిచ్చారు. రహ దారి భద్రత మాసోత్స వాల్లో భాగంగా విజయనగరం ట్రాఫిక్ పోలీసు లు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హె ల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు "హెల్మెట్ అవగాహన ర్యాలీ" విజయనగరం పట్టణం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కోట జంక్షన్, మూడు లాంతర్లు, గంట స్థంభం, కే.పి.టెంపుల్, చెన్నై షాపింగు మాల్, రైల్వే స్టేషను రోడ్డు మీదు గా తిరిగి ఆర్టీసి కాంప్లెక్స్ చేరేంత వరకు అవగా హన ర్యాలీ నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ము ఖ్య అతిథిగా హాజరై, హెల్మెట్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడు తూ ద్విచక్ర వాహనాలపై సురక్షితంగాప్రయాణం సాగించేం దుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరి గా హెల్మెట్లు ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలా మంది వాహన దారులు రహదారి ప్రమా దాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాల పాలై, గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్పటికీ చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొ నే పరిస్థితులు ఉంటాయన్నారు. రహదారి ప్రమాదాల్లో 50శాతం వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా హెల్మె ట్ ధరించుట వలన కలిగే లబ్ధిని వాహనదారు లకు వివరించి, హెల్మెట్ ధారణపట్ల అవగాహన కల్పించి, ప్రతీఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చేయాలనే సంకల్పంతో జిల్లా పోలీసుశాఖ పని చేస్తుందన్నారు.ప్రజలందరికి హెల్మ్ ధారణ పట్ల అవగాహన కల్పించి, వారి లో చైతన్యం వచ్చే విధంగా అవగాహన కార్యక్ర మాలు చేపడతామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పు డు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హె ల్మెట్ ధరించని యెడల వాహనదారులపై ఎం.వి.నిబం ధనలు ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వస్తే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం కారణంగా వారి కుటుం బాలు వీధిన పడకూడదన్నారు. అతివేగం ప్ర మాదకరమని, వేగంకన్నా సురక్షిత ప్రయాణం ముఖ్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, ప్రమాదాల నివారణలో పోలీసుశాఖకు సహకరించాల్సిందిగా ప్రజలను జిల్లా ఎస్పీవకల్ జిందల్ కోరారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిటిసి డి.మణికుమార్, ఎం.వి.ఐలు ఎం.మురళీకృష్ణ, యు.దుర్గా ప్రసా ద్, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, యూనివర్స్, సిఐలు సూరి నాయుడు, ఎస్.శ్రీనివాస్,టి. శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, ఎస్.కాంతారా వు, బి.లక్ష్మణరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయు డు, శ్రీనివాసరావు,ఇతర పోలీసు అధికారులు, ఆర్టీసి డిఎం, ఎస్.సి.సి. విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# విజయసాయిరెడ్డి స్థానంలో నల్లారి...

**తిరుపతి, జనవరి 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఆయన స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే మెగాస్టార్ చిరంజీవి పేరు ప్రముఖంగా వినపడుతున్నా అది ప్రచారం మాత్రమేనంటున్నారు. చిరంజీవి రాజకీయాలకు దూరంగా ఉండాలనుకుంటున్నారు. ఆయన సినిమాలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఆయన మోదీతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నంత మాత్రాన రాజకీయాల్లోకి తిరిగి ఎంట్రీ ఇచ్చినట్లు కాదని జనసేన ముఖ్యనేతలే చెబుతున్నారు. చిరంజీవి కూడా రాజ్యసభ పదవిని తీసుకునేందుకు ఇష్టంగా లేరు. అస్సలు రాజకీయాల జోకి రాకూడదని ఆయన బలంగా నిర్ణయించుకున్నారని మెగా ఫ్యాన్స్ చెబుతున్నారు అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అయితే చంద్రబాబు నాయుడు నుంచి కూడా పెద్దగా అభ్యంతర పెట్టకపోవచ్చని అంటున్నారు. చిత్తూరు జిల్లాలో నల్లారి, నారా కుటుంబాలు కలిస్తే వచ్చే ఎన్నికల్లోనూ అత్యధిక స్థానాలను సాధించవచ్చని, దీంతో పాటు రెడ్డి సామాజికవర్గంలోనూ సానుకూలత కూటమి పార్టీలకు లభిస్తుందన్న అంచనాతో ఆయనను ఎంపిక చేసే అవకాశాలున్నాయంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన తర్వాత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గత కొంతకాలం మౌనంగా ఉంటున్నారు. ఇటీవల ఆయన యాక్టివ్ కావడంతో హస్తిన నుంచి వచ్చిన సంకేతాలే కారణమని చెబుతున్నారు. విజయసాయిరెడ్డి రాజీనామా తన వల్లనే జరిగింది కాబట్టి తమకే కేటాయించాలని బీజేపీ పట్టుబట్టిందని, ఇప్పటికే చంద్రబాబు దృష్టిలో ఉందని, ఇటీవల అమరావతి లో జరిగిన హైలెవెల్ మీటింగ్ లోనే ఈ విషయం చర్చకు వచ్చినట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలాడుతున్నాయి. కేంద్రంలో కీలకమైన నేతను విజయసాయిరెడ్డి గత కొంత కాలం కలిసినప్పుడే రాజీనామా ఫిక్స్ అయిపోయిందంటున్నారు. అయితే వెనువెంటనే కాకుండా రాజీనామా నిర్ణయాన్ని కొంత ఆలస్యంగా విజయసాయిరెడ్డి వెల్లడించారని




అంటున్నారు. ఈ స్థానంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు దాదాపు ఖాయమయినట్లేనని అంటున్నారుచంద్రబాబు కూడా అందుకే చిత్తూరు జిల్లా నుంచి మంత్రి లేకుండా

తన కేబినెట్ ను విస్తరించడం కూడా అందుకు కారణమని చెబుతున్నారు. నల్లారి కుటుంబాన్ని పక్కనపెట్టారంటే అప్పుడే కొందరు సందేహించారు. అన్నదమ్ముల్లో ఒకరికి మంత్రి పదవి లభిస్తే మరొకరికి రాజ్యసభ పదవి దక్కదని భావించి పదవులకు దూరంగా ఉన్నారన్న టాక్ కూడా వినపడుతుంది. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని 2014 టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే పార్టీలో చేరిన వెంటనే నామినేటెడ్ పదవిని ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ పదవికి రెడ్డి కోటాలో నల్లారిని ఎంపిక చేస్తారన్న టాక్ బలంగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## కొందరు సైలెంట్... మరి కొందరు నిష్క్రమణ...

# వైసీపీలో ఏం జరుగుతోంది..

**నెల్లూరు, జనవరి 27, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పరంపరకొనసాగుతోంది. కీలక నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం సైలెంట్ ఉందన్న విమర్శలు వస్తున్నాయి. కష్టాల్లో ఉంటే పార్టీ తమను పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం... 11 సీట్లకే పరిమితమవ్వడం వైసీపీని కోలుకోలేని దెబ్బతీసింది. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన గ్రాఫ్ ను చక్కదిద్దే పనులు వైసీపీ చేస్తుందా? అంటే లేదనే చెప్పాలి. ఇక తాజా పరిస్థితులు చూస్తుంటే మళ్లీ ఎన్నికల సమయానికి అసలు పార్టీలో ఎవరుంటారో? లేరో? అనే సందేహం కలుగుకుతుంది. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో కీలక నేతలంతా సైలెంట్ అవ్వడం, ఒక్కొక్కరిగా పార్టీని వీడుతుండడంతో...పార్టీ పరిస్థితిపై అంతర్గత చర్చ మొదలైందని సమాచారం.వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడు విజయసాయిరెడ్డి వైసీపీని వీడడం, రాజకీయాలకు గుడ్ బై చెప్పడం..ఆ పార్టీకి అతిపెద్ద దెబ్బ. ఆయన తర్వాత ఇంకెంత మంది పార్టీని వీడుతారో? అనే సందేహాలు మొదలయ్యాయి. వైసీపీలో ఒకప్పుడు విజయసాయి రెడ్డి నెంబర్ 2గా ఉండేవారు.పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శిగా, చాలా కీలకంగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడానికి విజయసాయిరెడ్డి కూడా ఒక కారణంగా చెబుతారు. వైఎస్ జగన్ కుటుంబానికి చాలా సన్నిహితుడైన విజయసాయిరెడ్డి సడెన్ గా రాజకీయాలకు గుడ్ బై చెప్పడం వెనుక పెద్ద కారణమే ఉందనే ప్రచారం జరుగుతోంది.మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, అవంతి శ్రీనివాస్, భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, మాజీ ఐఏఎస్ ఇంతియాజ్ , వాసిరెడ్డి పద్మ... ఒక్కొక్కరిగా కీలక నేతలు వైసీపీకి గుడ్ బై చెబుతున్నారు. బయట నుంచి ఒత్తిళ్లు, పార్టీలో పరిస్థితులతో వీరంతా



వైసీపీని వీడినట్లు తెలుస్తోంది.వైసీపీ రాజ్యసభ ఎంపీలు ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ తమ పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి వేరే పార్టీల్లో చేరిపోయారు. రాజ్యసభలో 2024 ఎన్నికల సమయానికి 11 ఎంపీ సీట్లు ఉన్న వైసీపీ బలం క్రమంగా తగ్గుతోంది. విజయసాయి రెడ్డి రాజీనామాతో రాజ్యసభలో వైసీపీ ఎంపీల సంఖ్య 7కు తగ్గింది. త్వరలో మరికొంద మంది విజయసాయిరెడ్డి బాటలో నడుస్తారని తెలుస్తోంది.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ పార్టీ టైమ్ పొలిటీషియన్స్ అని వైఎస్ జగన్ విమర్శలు చేశారు. వారికి రాష్ట్రంలో కనీసం సొంత ఇల్లు లేదని, హైదరాబాద్ నుంచి రాజకీయాలు చేస్తు?న్నారని విమర్శించారు. వారు ప్రజలకు అందుబాటులో ఉండరని సెటైర్లు వేశారు. అయితే వైసీపీ ఓటమి తర్వాత జగన్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఆయన తరచూ బెంగళూరు వెళ్లిపోతున్నారు.పార్టీ క్యాడర్, కీలక నేతలకు అందుబాటులో ఉండడంలేదనే విమర్శలు వస్తున్నారు. సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వెళ్తానన్న వైఎస్ జగన్.. ఇంకా తన పర్యటనపై స్పష్టత ఇవ్వలేదు. వైసీపీ కనీసం ప్రతిపక్షంగా కూడా పనిచెయ్యట్లేదనే విమర్శలు వస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనకపోవడం, ప్రధాన సమస్యలపై స్పందించకపోవడం, మీడియాకు ముఖం చాటేయ్యడంతో పార్టీని మరింత బలహీనం చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మైక్ కనిపిస్తే ప్రతిపక్షంపై విరుచుకుపడే నేతలంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. కొడాలి నాని, జోగి రమేష్, పేర్ని నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, ఆర్కే రోజా, అంబటి రాంబాబు..ఇలా కీలక నేతలంతా మౌనం వహిస్తు?న్నారు. అంబటి రాంబాబు, ఆర్కే రోజా అడపాదడపా మీడియా ముందుకు వస్తున్నా...గతంలో ఉన్నంత వాడి, వేడి వీరి వ్యాఖ్యల్లో కనిపించడంలేదు.కొడాలి నాని, జోగి రమేష్, పేర్ని నాని అయితే పూర్తిగా సైలెంట్ అయ్యారు. పార్టీలో పరిస్థితులను అధిష్టానం నిశితంగా పరిశీలిస్తుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. త్వరలోనే జగన్ రంగంలోకి దిగుతారని పార్టీ నేతలు అంటున్నారు. జగన్ విదేశాల నుంచి తిరిగి రాగానే పరిస్థితులను చక్కదిద్దుతారని చెబుతున్నారు.

# అమరావతిలో ఎయిర్ పోర్టు, స్టేడియం

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గన్నవరం (విజయవాడ), విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, రాజమండ్రిలో ఎయిర్‌పోర్ట్‌లు ఉన్నాయి. వీటి ద్వారా విమానాల రాకపోకలు సాగుతున్నాయి. అయితే.. ఎయిర్ కనెక్టివిటీని మరింత పెంచాలని కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే మరో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని భావిస్తోంది.సీఆర్డీఏ పరిధిలో 3,000 నుంచి 5,000 ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ అధికారులు ఎయిర్ ఇండియాతో సహా అనేక కంపెనీల ప్రతినిధులతో దావోస్‌లో సమావేశమయ్యారు. విమానాశ్రయ నిర్మాణం ప్రణాళికలపై చర్చించారు. దీంతో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది.ఈ కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి అతి సమీపంలో నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయం ఉంది. ఇది విజయవాడ నుంచి 21.3 కిలోమీటర్ల దూరంలో ఉంది. విశాఖపట్నం వెళ్లే జాతీయ రహదారి పక్కనే ఎయిర్‌పోర్ట్ ఉంది. అయితే.. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటోంది. ఇక్కడికి చేరుకోవడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్త ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి సమీపంలో ప్లాన్ చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అమరావతిలో మళ్లీ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ భూములు సరిపడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ నిర్మిస్తే.. వివిధ కంపెనీలు తమ కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందిఅమరావతి ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తే.. ఇక్కడ ఎలాంటి రద్దీ ఉండదు కాబట్టి వేగంగా పనులు జరిగే అవకాశం ఉంది. పక్కా ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం చేపట్టవచ్చు. అలాగే రాజధానిలో విమానాశ్రయం ఉంటుంది. అమరావతికి వచ్చేవారు నేరుగా చేరుకోవచ్చు. అమరావతి అభివృద్ధి కూడా వేగంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

### భారీ స్టేడియం

తెలుగు రాష్ట్రాల్లో క్రికెట్ అభిమానులకు ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం.. మంచి కిక్ ఇస్తోంది. సకల వసతులతో, అన్ని హంగులతో తీర్చిదిద్దాలని భావిస్తున్న రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ? ఏసీఏ అధ్యక్షు?, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోందిఏపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నిర్మాణాలతో పాటు మిగతా వనరుల్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. రెండు వందల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మాంచాలని ప్రణాళికలు రచిస్తోంది. ఆ స్పోర్ట్స్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్.. ఈ స్టేడియం కోసం 60 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలన ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఏసీఏ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన? ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది.అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి విశేష చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎంపీ కేశినేని.. క్రికెట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా మూడు అకాడమిలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు అందుబాటులో ఉండేలా.. ఉత్తరాంధ్ర, విజయవాడ, రాయలసీలో ఈ అకాడమిలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే.. వీటిన నిర్వహణకు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ వంటి ప్రముఖుల్ని తీసుకు వస్తామని తెలిపారు.వారి ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.

## గేమ్ మొదలైనట్టేనా....

**విజయవాడ, జనవరి 26, పెన్ పవర్:** అనుకోని ఘటనలు ఏపీ రాజకీయాల్లో జరుగుతున్నాయి. ఊహించని ట్విస్ట్ లు చోటు చేసుకుంటున్నాయి. బిగినింగ్ లోనే ఇలా ఉంటే.. ఎండింగ్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తున్న అంశం. ఎందుకంటే కరడుగట్టిన వైసీపీ నేత



విజయసాయిరెడ్డి రాజీనామాతో ఇక ఏం జరిగినా పెద్దగా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. దీనిపై సోషల్ మీడియాలో అనేక కామెంట్స్ వినపడుతున్నాయి. జగన్ మళ్లీ జైలుకు వెళ్లే సమయం దగ్గరపడిందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. కనిపిస్తున్నాయి కూడా. జగన్ ను జైల్లో వేస్తే వైసీపీ అస్సలు ఉండదన్న అంచనాలో ప్రత్యర్థి పార్టీల అగ్రనేతలున్నారు. కేవలం ఒక్కసారి ఓటమితోనే అనేక మంది నేతలు పార్టీని వీడుతుండటంతో ఇక ఈసారి జైలుకెళితే ఒక్కరూ మిగలరన్న అంచనాల్లో అధినాయకులు ఉన్నట్లే కనిపిస్తుంది. వైఎస్ జగన్ గతంలో జైలుకు వెళ్లినప్పుడు పరిస్థితులు వేరు. ఇప్పుడు వేరు అని లెక్కలు వేసుకుంటున్నారు. అప్పుడు వచ్చిన సింపతీ ఇప్పుడు రాకపోవచ్చున్న గణాంకాలతో సహా కొందరు చెబుతున్నారు. అంజనం వేసి మరీ చూడాల్సిన అవసరం లేదని, ప్రజలతో పాటు క్యాడర్ కూడా ఈసారి జగన్ వెంట నడిచే అవకాశం లేకపోవచ్చున్న ధీమా వారిలో కనపడుతుంది. జగన్ కేసులు చివరి దశకు చేరుకున్నాయి. అనేక కేసులు ఆయనను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నాయి.ఆ కేసులు న్యాయపరంగా నిలబడతాయా? లేదా? అన్నది పక్కన పెడితే కొంతకాలం జైలు జీవితం జగన్ గడపక తప్పదని అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు యాభై మూడు రోజుల పాటు స్కిల్ డెవలెప్ మెంట్ కేసులో రాజమండ్రి జైలులో ఉన్నారు. జగన్ ను జైలుకు పంపడంలో భాగంగానే ఈ రాజీనామాలంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. జగన్ పక్కన ఉన్న వారిని ముందు బయటకు పంపి, ఒంటరిని చేసిన తర్వాత జగన్ ను జైలుకు పంపితే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావన్న భావనలో ఉన్నారు. పార్టీని లీడ్ చేసే వారిని ఒక్కొక్కరిని పార్టీ నుంచి బయటకు పంపి తర్వాత జగన్ ను జైలు కు పంపాలన్న భావన కనపడుతుందని వైసీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అయితే జనంలో వచ్చే సానుభూతి వెల్లువను ఎవరూ ఆపలేరంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జగన్ జైలుకెళితే ఏపీలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందన్న అంచనాలు కూడా సోషల్ మీడియాలో పెద్దయెత్తున వినిపిస్తున్నాయి ఏపీలో బీజేపీ, జనసేన పార్టీ బలం పెంచుకోవడానికి ఇది ఒక మార్గమని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కూటమి పార్టీలోని బీజేపీ ఆడుతున్న గేమ్ లో భాగమేనంటూ కొందరు పోస్టింగ్ లు పెడుతున్నారు. ఢిల్లీ స్థాయిలో జరుగుతున్న గేమ్ లో భాగంగానే విజయసాయిరెడ్డి రాజీనామా చేశారంటూ అనేక మంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ సెగ కేవలం జగన్ తోనే ఆగిపోదని, చంద్రబాబు పార్టీ కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొందరు టీడీపీ సానుభూతి పరులు నెట్టింట సూచిస్తున్నారు. ఢిల్లీ టీం ను గుడ్డిగా నమ్మితే అంతకంటే పెద్ద జోక్ మరేదీ ఉండదని, దేశంలో జరుగుతున్న పరిణామాలను చూసైనా చంద్రబాబు జాగ్రత్తలు పాటించాలని పలువురు ఇప్పటికే తమ సూచనలు అందచేస్తున్నారు. మొత్తం మీద ఏపీలో ఏదో జరుగుతుందన్నది మాత్రం తెలుస్తుంది. కానీ అది ఏంటన్నది మాత్రం ఎప్పటికప్పుడు సస్పెన్స్ గానే కొనసాగుతుంది.

## ఎవరిది పై చేయి... లోకేష్ వర్సెస్ పవన్

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఒక ఏడాది ఉన్న తీరుగా మరొక ఏడాది ఉండే అవకాశం లేదు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాది సమయంలోనే అనేక విషయాలు రాజకీయంగా చోటు



చేసుకున్నాయి. ఉప ముఖ్యమంత్రి పదవిని లోకేష్ కు ఇవ్వాలంటూ డిమాండ్ పెద్ద సౌండ్ పార్టీ నేతల నుంచి వినిపించడం, దానిని చంద్రబాబు స్వయంగా ఆఫ్ చేయడంతో కొంత మేరకు వివాదం సద్దుమణిగిందనే అనుకోవాలి. ఎందుకంటే ఈ నినాదం సద్దుమణగడం తాత్కాలికమేనని అందరికీ తెలుసు. ఎందుకంటే నారా లోకేష్ ను ప్రతి టీడీపీ కార్యకర్త తమ భవిష్యత్ నేతగానే భావిస్తున్నారు. అలాగే ఎప్పటి నుంచో చూస్తున్నారు. అయితే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంత కాలం అది జరగదన్నది కూడా పార్టీ నేతలకు తెలుసు. ఎందుకంటే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకే వర్గానికి చెందిన వారికి ఇచ్చే సంప్రదాయం ఆంధ్రప్రదేశ్ లో లేకపోవడమే. పవన్ కల్యాణ్ కూడా అగ్రకుల సామాజికవర్గమే కావడంతో మరో ఉప ముఖ్యమంత్రి పదవి మాత్రం మరో అగ్రకులానికి ఇచ్చే అవకాశం లేదు. అందుకు చంద్రబాబు సుతారమూ అంగీకరించరు. అందుకే ఆ నినాదాన్ని ఆదిలోనే చంద్రబాబు సమర్థవంతంగా తుంచి వేయగలిగారు. అయితే ఎవరూ కాదనలేని వాస్తవం మాత్రం చంద్రబాబు తర్వాత పార్టీ పగ్గాలు చేపట్టేది లోకేష్ మాత్రమేనని అందరూ ఆ నినాదాన్ని అందుకున్నారన్నది అందరికీ తెలిసింది.. మరోవైపు పవన్ కల్యాణ్ కూడా ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే అవకాశం లేదు. ఎందుకంటే రాజకీయాల్లో చంద్రబాబు తన కంటే చాలా సీనియర్. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుతో పవన్ కల్యాణ్ తనను తాను పోల్చుకోను కూడా పోల్చుకోరు. అందుకే శాసనసభ సాక్షిగా పవన్ కల్యాణ్ మరో పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకున్నారు. మరో ఉప ముఖ్యమంత్రి పదవిని వేరొకరికి ఇస్తే తన అభిమానులతో పాటు, సొంత సామాజికవర్గం నుంచి కూడా ఆయన పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అందుకే ఈ విషయంలో మౌనంగా ఉన్న పవన్ కల్యాణ్ చంద్రబాబు చేతనే ఆ నినాదాన్ని తాత్కాలికంగా ఆపగలిగారు. అయితే ఇద్దరూ వయసులో చిన్న వారే. రాజకీయంగా ఇద్దరికీ భవిష్యత్ ఉంది. రెండు పార్టీలూ ఆంధ్రప్రదేశ్ లో కలసి పోటీ చేయాల్సిన అవసరాన్ని కూడా ఇద్దరూ గుర్తించాల్సి ఉంది. అదే సమయంలో ఇద్దరూ పోటీ పడితే విడిపోయి పడిపోతామని కూడా ఇద్దరికీ తెలియంది కాదు. అందుకే పట్టుబట్టరు. అలాగని పట్టువిడుపులకు పోరు. ఎవరి పంథా వారిదే. ఎవరి ఆలోచనలు వారివే. వీరిద్దరినీ సమతూకంగా రాజకీయంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత చంద్రబాబు చేతుల్లోనే ఉంది. చంద్రబాబు ఎవరి పక్షమో వహించే వీలు లేదు. అయితే ఇది దీర్ఘకాలంగా పనిచేయదని, భవిష్యత్ లో ఈ ఇద్దరి నేతల మధ్య పోటీ తప్పదన్న విశ్లేషణలు సోషల్ మీడియాలో బాగా వినపడుతున్నాయి. జనసేన నేతలు కూడా ఇదేరకమైన పోస్టింగ్ లు నెట్టింట వైరల్ అవుతున్నాయి...

## బస్సు బోల్తా.. 15 మందికి గాయాలు

**కడప పెన్ పవర్:** దువ్వూరు మండలం గుడిపాడు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న బస్సు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్తుండగా ఈ బస్సుకు ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పాకిస్థాన్‌కు విండీస్ దిమ్మతిరిగే షాక్... పాక్ గడ్డపై 35 ఏళ్ల తర్వాత కరేబియన్ జట్టు అద్భుత విజయం

ముల్తాన్ వేదికగా వెస్టిండీస్, పాకిస్థాన్ రెండో టెస్టు

120 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన కరేబియన్ జట్టు

ఈ విజయంతో రెండు టెస్టు మ్యాచ్ ల సిరీస్ 1-1తో సమం

చివరిసారిగా పాకిస్థాన్ గడ్డపై 1990లో టెస్టు మ్యాచ్‌లో గెలిచిన విండీస్



**హైదరాబాద్ పెన్ పవర్:** ముల్తాన్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో ఆతిథ్య పాకిస్థాన్‌కు ఊహించని షాక్ తగిలింది. సొంత గడ్డపై పాక్ పరాజయం పాలైంది. పాకిస్థాన్‌ను కరేబియన్ జట్టు 120 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో 35 ఏళ్ల తర్వాత పాక్ గడ్డపై విండీస్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఇంతకుముందు చివరిసారిగా పాకిస్థాన్ గడ్డపై వెస్టిండీస్ 1990లో గెలిచింది. ఫైసలాబాద్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో కరేబియన్ జట్టు విజయం సాధించింది. ఆ తర్వాత 1997, 2006లో అక్కడ పర్యటించిన విండీస్‌కు ఒక్క విజయం కూడా దక్కలేదు. అలా 35 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఈరోజు పాక్ గడ్డపై సూపర్ విక్టరీని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో విండీస్ తొలి ఇన్నింగ్స్ లో 163 రన్స్ చేయగా... పాక్ 154 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత 9 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కరేబియన్ జట్టు 244 రన్స్ చేసింది. మొత్తంగా ఆతిథ్య జట్టుకు 254 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే, పాక్ రెండో ఇన్నింగ్స్ లో కేవలం 133 రన్స్‌కే పరిమితమైంది. దీంతో విండీస్ 120 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక విజయంతో రెండు టెస్టు మ్యాచుల సిరీస్ 1-1తో సమం అయింది. మొదటి టెస్టులో పాకిస్థాన్ విజయం సాధించిన విషయం తెలిసిందే.

## మీరు ఎప్పటికీ రిటైర్ అవ్వొద్దు.. రోహిత్‌కు 15 ఏళ్ళ అభిమాని ఎమోషనల్ లెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం పేలవ ఫామ్ లో కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ లోనే కాదు దేశవాళీ క్రికెట్ లోనూ హిట్ మ్యాన్ చెత్త ఫామ్ కొనసాగుతుంది. ఫామ్ కోసం రంజీ ట్రోఫీ బాట పడితే రెండు ఇన్నింగ్స్ ల్లోనూ ఘోరంగా విఫలమయ్యాడు. ఇటీవలే జమ్మూ కాశ్మీర్ తో జరిగిన మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో 3 పరుగులే చేసిన రోహిత్.. రెండో ఇన్నింగ్స్ లో 28 పరుగులతో సరిపెట్టుకున్నాడు. 10 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ ట్రోఫీకి తిరిగి వచ్చిన తర్వాత కూడా అతని అదృష్టం మారలేదు. ముంబై, భారత జట్టుకు కెప్టెన్ గా ఇలాంటి ప్రదర్శన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు.

15 ఏళ్ళ అభిమాని ఎమోషనల్ అవుతూ రోహిత్ కు రాసిన లెటర్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. " క్రికెట్ లాంటి అద్భుతమైన క్రీడ చూడడానికి నా అభిమాన ఆటగాడు రోహిత్ కారణం. ఈ యుగంలో నేను పుట్టడం.. నీ క్లాస్ బ్యాటింగ్ ను చూడడం నా అదృష్టం. మీరు నా ఆరాధ్య దైవం. ఫామ్ తాత్కాలికం. క్లాస్ శాశ్వతం. మీరు ఈ మధ్య కాలంలో బిగ్ ఇన్నింగ్స్ ఆడకపోయినా పర్వాలేదు. మీరు త్వరలోనే ఫామ్ లోకి వస్తారని ఆశిస్తున్నా. నిన్న మీరు కొట్టిన మూడు సిక్సర్లు అద్భుతం. నేను మ్యాథ్స్ క్లాస్ లో కూర్చొని మీ బ్యాటింగ్ చూసాను. ద్వేషించే వారు ఎప్పటికీ ద్వేషిస్తూనే ఉంటారు. కానీ మీ నాయకత్వ లక్షణాలు అద్భుతం. కెప్టెన్ గా ప్లేయర్ గా రెండు విభాగాల్లో మీరు విజయం సాధించారు. మీ కోసం నేను ప్రతి మ్యాచ్ చూస్తా. దయచేసి ఎప్పటికీ రిటైర్ కావద్దు. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో మీరు ప్రత్యర్థి జట్లను చీల్చివేస్తారని భావిస్తున్నాను. స్పోర్ట్స్ అనలిస్ట్ కావాలనేది నా కల. నేను రాజస్థాన్ రాయల్స్‌తో కలిసి ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసాను. త్వరలో మీరు ఫామ్ లోకి తిరిగి రావాలని కోరుకుంటున్నాను". అని ఛత్రియా అనే అభిమాని లెటర్ ను ముగించాడు.

## 'ఐసీసీ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024'.. అట్లుంటది బుమ్రాతోని..!




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. 'ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024'కు ఎంపికై క్రికెట్ చరిత్రలోనే సరికొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ఈ అవార్డు దక్కించుకున్న తొలి బౌలర్ బుమ్రానే కావడం గమనార్హం. 2018లో చివరిగా టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి దక్కిన ఈ గౌరవం మళ్లీ బుమ్రా రూపంలో టీమిండియాకు దక్కింది. 2024 టెస్ట్ క్రికెట్‌లో 14.92 యావరేజ్‌తో 71 వికెట్లు తీసి బుమ్రా సత్తా చాటడంతో ఈ అవార్డు దక్కింది. సొంతగడ్డపై ఇంగ్లండ్, బంగ్లాదేశ్ జట్లపై టీమిండియా విజయం సాధించడంలో.. ఓవర్సీస్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లతో జరిగిన టెస్ట్ మ్యాచుల్లో అద్భుతమైన బౌలింగ్‌తో రాణించి బుమ్రా శభాష్ అనిపించుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తీవ్ర ఒత్తిడి ఉన్న సందర్భంలో కూడా ఐదు మ్యాచుల్లో 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా బుమ్రా నిలిచాడు. ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో కూడా బుమ్రానే నంబర్ 1 స్థానంలో నిలవడం విశేషం.ఇంగ్లండ్ క్రికెటర్స్ హ్యారీ బ్రూక్, జో రూట్ తో పాటు శ్రీలంక క్రికెటర్ కమిందు మెండిస్ 'ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024' కోసం పోటీ పడినప్పటికీ బుమ్రా అద్భుతమైన ఆట తీరుతో రాణించి, వీరిని అధిగమించి రికార్డు సృష్టించాడు.'ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024' దక్కడం పట్ల వరల్డ్ క్రికెట్‌లోనే దిగ్గజ బౌలర్ అయిన బుమ్రా హర్షం వ్యక్తం చేశాడు.

ఈ అవార్డు కేవలం తన వ్యక్తిగత ప్రతిభ వల్ల మాత్రమే దక్కలేదని, తోటి క్రికెటర్లు, కోచ్ లు అందించిన తోడ్పాటు, అభిమానుల మద్దతు వల్లే ఇది సాధ్యమైందని బుమ్రా తెలిపాడు. టెస్ట్ క్రికెట్ తన హృదయానికి ఎంతో దగ్గరైన ఫార్మాట్ అని, ఈ అవార్డ్ తనకెంతో ప్రత్యేకమైందని బుమ్రా సంతోషం వ్యక్తం చేశాడు. ఇక.. టీమిండియా మహిళల జట్టుకు కూడా స్మృతి మందాన రూపంలో గౌరవం దక్కింది. 'ఐసీసీ ఉమెన్స్ ఓడీఐ(%ాణ×%) క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా స్మృతి మందాన నిలిచింది.

## బాలయ్య హీరోయిన్ సొగసైన ప్రదర్శన



## 'దేవర' లెక్క ప్రశాంత్ నీల్ సరి చేస్తాడా?



ఆర్ ఆర్ ఆర్ చిత్రంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొమరం భీమ్ పాత్రలో? రాజమౌళి ఏ రేంజ్ లో ఆవిష్కరించాడో చెప్పా ల్సిన పనిలేదు. అందులో అల్లూరి సీతారామరాజు పాత్రతో సరిపోల్చితే కాస్త భీమ్ రోల్ వీక్ గా ఉన్నా? తారక్ ని తెరపై చూపించినంత సేపు ఓ హై తీసుకు రాగలిగాడు జక్కన్న. చరణ్- తారక్ ఎంట్రీ బ్రిడ్జి సన్నివేశం గానీ, బ్రిటీష్ సామ్రాజ్యంలోకి అడవి మృగాలతో తారక్ దాడి చేసే సన్నివేశాలు గానీ తారక్ ఇమేజ్ ని అమాతం రెట్టింపె చేసిన సన్నివేశాలే అవన్నీ.క్లైమాక్స్ లో అదే తారక్ ని కాస్త వీక్ గా చూపించడంతో? థియేటర్లో కుర్చీలు విరిగిన సంగతి తెలిసిందే. అలాంటి తారక్ ని %-%దేవర%-%లో కొరటాల శివ ఆవిష్కరించిన తీరు మాత్రం కొంత నిరుత్సాహ పరిచింది. సినిమాకి డివైడ్ టాక్ రావడానికి ఇదీ ఓ కారణం. సినిమా కాన్సెప్ట్ పక్కనబెడితే? తారక్ లో హై ఓల్టేజ్ ఎనర్జీని కొరటాల సరిగ్గా ఎగ్జిక్యూట్ చేయలే కపోయాడు? అన్న విమర్శ తెరపైకి వచ్చింది. హీరో ఎలివేషన్ సన్నివేశాలు ఏమాత్రం హై తీసుకు రాలేకపోయాయి అన్నది వాస్తవం.

ఓ సాధారణ సినిమా లాగే అనిపించింది. అయితే ఇప్పుడా లెక్కలన్నింటిని ప్రశాంత్ నీల్ సరిచేయాల్సి ఉంది. ప్రస్తుతం ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ వర్మ %-%డ్రాగన్%-% అనే పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ గత చిత్రాలు %-%కేజీఎఫ్%-% లో యశ్ రోల్, %-%సలార్%-% లో ప్రభాస్ ని ఏ రేంజ్ లో చూపించాడో తెలిసిందే. ఓ సరికొత్త ప్రపంచాన్నే చూపించి హీరో పాత్రలను నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లాడు. బలమైన కథా నేపథ్యంతో పాటు పాత్రల్ని కూడా అంతే బలంగా రాసుకుని హీరో పాత్రని మరింత హైలో తీర్చిది ద్దడంలో? ప్రశాంత్ నీల్ రాజమౌళి కన్నా రెండు ఆకులు ఎక్కువే చదివాడు అన్న ప్రశంస అందుకున్నాడు.ఇప్పుడు తారక్ ని కూడా అదే రేంజ్ లో చూపిస్తాడు? అన్న అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రశాంత్ నీల్ స్టోరీ నేపథ్యాన్ని ఎలాంటిది తీసుకున్నా హీరో పాత్రని మాత్రం సాలిడ్ గానే చూపిస్తాడు. విజువల్ గా హీరో పాత్ర ఎంతో ఎగ్జైట్ మెంట్ తోనే సాగుతుందని భావిస్తున్నారు. మయన్మార్ -భూటాన్ నేపథ్యంలో సాగే స్టోరీ అని ప్రచారంలో ఉంది. ఆ నేపథ్యాన్ని బేస్ చేసుకుని తారక్ రోల్ డిజైన్ చేసి ఉంటాడని తెలుస్తోంది.

## ఆమ్నా షరీఫ్ శైలి స్వచ్ఛమైన గాలి



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com